కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 28 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 239, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## నారావారిపల్లి చేరుకున్న చంద్రబాబు



**నారావారి పల్లి నవంబర్ 27 (నిఘా న్యూస్):** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలలో పాల్గొనడానికి బుధవారం రాత్రి చంద్రగిరి మండలం,నారావారి పల్లి గ్రామానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ..మిగతా 2లో

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



2

### రేవంత్ రెడ్డి తాత దిగొచ్చినా...

# వెంట్రుక పీకలేరు

### నేను మీరు అనుకున్నంత మంచోడిని అసలే కాదు: కేటీఆర్

- రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడిగా బండి అని కేటీఆర్ ఎద్దేవా
- ఓ సన్నాసి, కలెక్టర్ రూపంలో కాంగ్రెస్ కార్యకర్త విధులు నిర్వర్తిస్తున్నారు
- పార్టీ మారండని కలెక్టర్ మనోళ్లకు చెప్తున్నాడంట
- అతి చేస్తున్న కలెక్టర్లు, పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తా
- ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాపాడుకుంటున్న బీజేపీ నాయకత్వం
- సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో కేటీఆర్



తెలంగాణలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఆర్ఎస్ బ్రదర్స్‌లా ఉంటున్నారు

**రాజన్న సిరిసిల్ల నవంబర్ 27 (నిఘా న్యూస్):** సిరిసిల్ల కలెక్టర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు పారేసుకున్నారు. ఆయన సన్నాసి అంటూ తిట్లపురాణం అందుకున్నారు. మంగళవారం సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్ లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సిరిసిల్ల కలెక్టర్

> ఊడల మర్రి ఎంత గొప్పదో కేసీఆర్ అంత గొప్పోడు.. ఈ విషయం చిల్లర వెధవలకు అర్థం కాదు

పై కామెంట్లు చేశారు. "ఒక కాంగ్రెస్ కార్యకర్త వచ్చి కలెక్టర్ రూపంలో కూసున్నడు గిసొంటి సన్నాసులను తీసుకొచ్చి కక్షపూరితంగా రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నరు. అయినా ఫరక్‌పడది. బీఆర్ఎస్ వెంట్రుక కూడా ఎవడు పీకలేడు అంటూ కలెక్టర్ పై విరుచుకుపడ్డారు. ఆయన (కలెక్టర్) మన నాయకులను సీదా మాట్లాడుతుండటమీరు పార్టీ మారండని చెప్తుండట. గంత గొప్పోడున్నడు ఇక్కడి ..మిగతా 2లో



### ఇజ్రాయెల్-హెజ్బుల్లా మధ్య...

## కాల్పుల విరమణ ఒప్పందం

### ప్రపంచ శాంతికి కీలకమైన పరిణామం

### కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రకటించిన బైడెన్

**న్యూఢిల్లీ నవంబర్ 27(నిఘా న్యూస్):** ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విషయంలో కీలకమైన పరిణామం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణపై అంగీకారం కుదుర్చుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడిరచారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో ప్రకటించారు. 'ఇదొక శుభవార్త. నేను ఇజ్రాయెల్, లెబనాన్ నాయకులతో మాట్లాడాను. టెల్‌అవీవ్-హెజ్‌బొల్లాల మధ్య ఉత్కంఠభరిత పరిస్థితులకు ముగింపు చేకూర్చేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను వారు సమర్థించారు. ఇది ఒక మంచి అడుగు అని బైడెన్ తెలిపారు.ఇక ఈ పరిణామంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందిస్తూ, ఈ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది లెబనాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. మేము ఒప్పందానికి కట్టుబడి ఉంటాం. కానీ ఉల్లంఘనల జరిగితే తగిన ప్రతిస్పందన ఇస్తాం. విజయం సాధించే వరకు మేము ఏకంగా పోరాటం కొనసాగిస్తాం అని నెతన్యాహు స్పష్టం చేశారు.

## చనిపోతే గాని స్పందించని అధికారులు



### అధికారులు నిద్రపోతున్నారా అంటూ ఆగ్రహం

### హైకోర్టు ఆదేశిస్తేనే విధులు నిర్వర్తిస్తారా

### పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్ నవంబర్ 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల ..మిగతా 2లో

## తెలంగాణలో భాజపా వేగంగా విస్తరిస్తోంది



### ప్రధానమంత్రి నరేంద్రమోదీ

### మోదీతో తెలంగాణ భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశం

**న్యూఢిల్లీ నవంబర్ 27(నిఘా న్యూస్):** తెలంగాణలో భాజపా వేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రానికి చెందిన భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం అయ్యారు. దిల్లీ: తెలంగాణలో భాజపా వేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రానికి చెందిన భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని తన కార్యాలయంలో తెలంగాణ భాజపా నేతలతో ప్రధాని ప్రత్యేకంగా ..మిగతా 2లో

### రాజ్యసభ రేసులో

## కూటమి నేతలు

### మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి

### మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం

దాదాపు ఖరారైనట్లు చెబుతున్న నేతలు

మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ

జనసేన నుంచి నాగబాబుకు అవకాశం..!



2



### ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం

## విశ్వ ప్రయత్నాలు

**న్యూఢిల్లీ నవంబర్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై ..మిగతా 2లో

### టీడీపీ సభ్యత్వం తీసుకున్న

## 52 లక్షల మంది

### నారా లోకేశ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



**అమరావతి నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను ..మిగతా 2లో



2

### ప్రధాని మంత్రితో

## పవన్ భేటీ

కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తోనూ పవన్ సమావేశం

## మహా పీఠంపై మోదీ నిర్ణయమే ఫైనల్

### మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

**ముంబై నవంబర్ 27 (నిఘా న్యూస్):** మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉందని ఏక్‌నాథ్ చెప్పారు.మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు.నేను ఒక కార్య కర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు ..మిగతా 2లో



### ఏపీ సీఐడీ మాజీ చీఫ్‌కు

## లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలి

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజు



2



### గంజాయి సాగును గుర్తించేందుకు

## డ్రోన్ల సాయం

గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ఈగల్‌గా నామకరణం

2

## ప్రధాని మంత్రితో
# పవన్ భేటీ
### కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తోనూ పవన్ సమావేశం

**న్యూఢిల్లీ నవంబర్ 27 (నిఘా న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో ఏపీకి సంబంధించి పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చించినట్లు తెలుస్తుంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి అనంతరం ఇప్పటికే పవన్ ఓసారి ఢిల్లీ పర్యటనకు వచ్చిన విషయం విధితమే. ఇక ప్రధాని మోదీతో భేటీకి ముందు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సైతం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. పవన్ వెంట ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఉదయ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఇక పార్లమెంట్ భవనంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పవన్‌ను కలిశారు.

## మహా పీఠంపై
# మోదీ నిర్ణయమే ఫైనల్

మొదటి పేజీ తరువాయి...

అరిగేలా తిరిగానని పేర్కొన్నారని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శిందే వ్యాఖ్యానించారు. మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడిరచారు. జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశానని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు. ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసుకున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పని చేస్తానని అన్నారు.

## చనిపోతే గాని
# స్పందించని అధికారులు

మొదటి పేజీ తరువాయి...

నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖల్కెంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శ్కెలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శ్కెలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్‌కు
# లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలి

**ఢిల్లీ నవంబర్ 27 (నిఘా న్యూస్):** తనను కస్టోడియల్ టార్చర్ చేసిన సీఐడీ మాజీ ఏఎస్పీ విజయ్ పాల్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. విజయ్ పాల్‌ను అరెస్ట్ చేయడం చాలా సంతోషంగా అనిపించిందని రఘురామ తెలిపారు. రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ఎన్నో దందాలు చేశారని, నేడు ఆయన పాపం పండిరదని డిప్యూటీ స్పీకర్ అన్నారు. తనను టార్చర్ చేసిన కేసులో పోలీసులు ఎన్ని ప్రశ్నలు అడిగినా విజయ్ పాల్ తెలియదని క్రిమినల్లాగా సమాధానాలు చెప్తున్నారని ఆయన మండిపడ్డారు. కాగా, రఘురామ కేసులో నిన్న(మంగళవారం) ఒంగోలు పోలీసులు విజయ్ పాల్‌ను అరెస్టు చేశారు. కస్టోడియల్ టార్చర్‌లో అసలు కుట్రదారు ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ అని రఘురామ చెప్పారు. అందరూ కలిసి కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని శిక్షించడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైందని రఘురామ అన్నారు. ప్రధాన నిందితుడు పీవీ సునీల్ కుమార్ తులసి వనంలో గంజాయి మొక్కలాంటి వ్యక్తని ఆయన ధ్వజమెత్తారు. పీవీ సునీల్ కుమార్‌కి లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలని రఘురామ కోరారు. అతను దేశం విడిచి పారిపోకుండా చూడాల్సిన బాధ్యత ఏపీ పోలీసులపై ఉందని అన్నారు. సునీల్ కుమార్, విజయ్ పాల్ అంతా ఓ ముఠా అని మండిపడ్డారు రఘురామ. తనను టార్చర్ చేసిన వారికి న్యాయస్థానంలో తప్పకుండా శిక్షపడుతుందనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ-5గా సూపరింటెండెంట్ ప్రభావతి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినట్లు రఘురామ చెప్పారు. ఆమె మెడికల్ రిపోర్ట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని ఆయన తెలిపారు. ఈ కేసులో అందరినీ శిక్షించడానికి ఎక్కువ సమయం పట్టదని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన చెప్పారు. అలాగే ఇవాళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని కలుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మరోవైపు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ సైతం కోరినట్లు రఘురామ తెలిపారు.


## రేవంత్ రెడ్డి తాత దిగొచ్చినా...
# వెంట్రుక పీకలేరు

మొదటి పేజీ తరువాయి...

కలెక్టర్. ఎన్ని రోజులు ఈ కలెక్టర్లు, పోలీసులు, అధికారుల నాటకాలు. మనం కూడా చూద్దాం. నేను అంత మంచోన్నేం కాదు ఎవరెవరైతే అతి చేస్తున్నరో, కాంగ్రెస్ కర్యకర్తల్లా పని చేస్తున్నరో వారికి వడ్డీతో సహా ఇస్త. రేవంత్‌రెడ్డి కాదు వాని తాత వచ్చినా, జేజమ్మ వచ్చినా సిరిసిల్లలో మీ వెంట్రుక కూడా పీకలేరని అన్నారు. ఆర్ఎస్ బ్రదర్స్ లా రేవంత్, సంజయ్. తెలంగాణలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్. ఆర్ఎస్ బ్రదర్స్ లా ఉంటున్నారని కేటీఆర్ విమర్శించారు. బీజేపీ నాయకత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రక్షణ కవచంలా ఉందని, రేవంత్ మీద ఈగ వాలనీయకుండా కంటికి రెప్పలాగా సంజయ్ కాపాడతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు ఎవరంటే బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. "హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొడుతుంటే రేవంత్ మంచి పని చేస్తున్నడని రఘునందన్ రావు కితాబిచ్చారు. సంజయ్ ను కరీంనగర్ ఎంపీగా గెలిపించేందుకు రేవంత్ ఓ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టారు. రేవంత్ తానా అంటే బీజేపీ తందాన అంటున్నది. ఈ రెండు పార్టీల భరతం పట్టాలని అన్నారు. రాష్ట్రంలోనే ఎక్కువ మంది పవర్ లూమ్ కార్మికులు సిరిసిల్లలో ఉంటే, యార్న్‌బ్యాంక్ ను వేములవాడలో పెట్టారు. పుండు ఒక చోటుంటే మందోచోట పెట్టినట్టుంది కాంగ్రెసోళ్ల తెలివి అని విమర్శించారు. కేసీఆర్ పై ప్రజలకు అమితమైన ప్రేమ ఉందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలొచ్చినా బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 29న కరీంనగర్ లో నిర్వహించే 'దీక్షా దివస్'ను సక్సెస్ చేయాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ మహావృక్షం కేసీఆర్ మహావృక్షం అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అనే మొక్కను మొలువనియ్య అని రేవంత్ మాట్లాడుతుండు. కేసీఆర్ మొక్క కాదు పాలమూరు జిల్లాలోని ఊడల మర్రి వంటి మహావృక్షం. ఊడల మర్రి ఎంత గొప్పదో అంత గొప్పోడు. ఈ విషయం చిల్లర వెధవలకు అర్థం కాదు. కేసీఆర్ ను ఫినిష్ చేస్తామని చెప్పిన నాయకులు ఇయ్యాల్ల హైద్రాబాద్ లో ఒక్కడు లేడు. రేవంత్ ను చూసుకుని ఎగిరెగిరి పడుతున్న కాంగ్రెస్ నాయకులు.. అధికారులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తామంటే ఊరుకోం" అని హెచ్చరించారు. "రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో గొడవలు జరుగుతున్నా పట్టించుకున్న నాయకుడే లేడు. భూసేకరణను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కలెక్టర్, అధికారులు బహిరంగ విచారణ చేపడితే ప్రజలు నిరసన తెలుపుతూ ఉరికిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికిచ్చి ఉరికిచ్చి కొట్టెటోళ్లు" అని అన్నారు. రేవంత్ రెడ్డి బ్రదర్ తిరుపతి రెడ్డి గూండాయిజం చేస్తున్నాడని మండిపడ్డారు.



# రాజ్యసభ రేసులో కూటమి నేతలు




**అమరావతి నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదల్కెంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది. ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారు కూటమి నేతలు. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని, మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు. ఇక టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం. అలాగే, జనసేన నుంచి నాగబాబు బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. అయితే ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండిరటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్లపదవీ కాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం. నాలుగేళ్ల టర్మ్ ఉన్న రెండో సీటు కోసం విపరీతమైన పోటీ నడుస్తోంది. ఈ సీటును జనసేనకు ఇస్తే మెగా బ్రదర్ నాగబాబుకు అవకాశం ఇవ్వొచ్చని టాక్. ఒకవేళ రెండేళ్ల టర్మ్ సీటును గాని జనసేనకు కేటాయిస్తే మాత్రం నాగబాబు తప్పుకోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇక, బీజేపీ నుంచి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. కిరణ్‌కు బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చిందని ఖచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నారు. కాకినాడకు చెందిన సానా సతీష్ కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు ఇంకా మూడ్రోజులు మాత్రమే ట్కెముంది. ఈనెల 30లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. మరి, మూడు సీట్లను మూడు పార్టీలూ సమానంగా పంచుకుంటాయా లేక లెక్క మారుతుందా, మరో మూడ్రోజుల్లో తేలిపోనుంది. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది. రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్త్‌లు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం.అయితే, గత కొన్నేళ్లుగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేదు. దీంతో ముున్ముందు ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ టీడీపీ కూటమికే దక్కనున్నాయి.

# ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్




**న్యూఢిల్లీ నవంబర్ 27 (నిఘా న్యూస్):** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్ యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డ్కెరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే, 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండిరగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండిరగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకు నేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

# గంజాయి సాగును గుర్తించేందుకు డ్రోన్ల సాయం

**అమరావతి నవంబర్ 27 (నిఘా న్యూస్):** గంజాయి విక్రయాలకు చెక్ పెట్టేందుకు ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. గంజాయి అమ్మే వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నిలిపివేయాలని నిర్ణయించింది. నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ బుధవారం భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. అలాగే యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, సచివాలయాల పరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈగల్ కమిటీల్లో మహిళా సంఘాలు, ఆశా వర్కర్లలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అమరావతి సచివాలయంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన బుధవారం ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరును 'ఈగల్'గా మార్చడంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. టాస్క్ ఫోర్స్ విధివిధానాలతో పాటు కీలక నిర్ణయాల దిశగా సబ్ కమిటీ సమాలోచనలు జరిపింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రులు సంధ్యారాణి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ కట్టడి చేయడంతోపాటు బాధితులను ఆ వ్యసనం నుంచి బయట పడేయడం, గంజాయి సాగు, మత్తుపదార్థాల విక్రేతల మీద కఠిన చర్యలు తీసుకోవడంపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాల అమలుకు యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్‌ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ టాస్క్‌ఫోర్స్ విధివిధానాలతోపాటు మరికొన్ని కీలక నిర్ణయాలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టేందుకు పోలీసులు స్మార్ట్ వర్క్ చేస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయిని అరికట్టేందుకు టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి సాగుదారుల ఆట కట్టిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డ్రోన్లతో గంజాయి సాగును అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో 3. 55 ఎకరాల్లో సాగుచేస్తున్న గంజాయిని డ్రోన్ల సాయంతో గుర్తించి ధ్వంసం చేశారు. మూడు అడుగుల ఎత్తు మేర పెరిగిన గంజాయి మొక్కలను కనిపెట్టేలా డ్రోన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. డ్రోన్లలో హై డెఫినీషన్ ఫొటోలు తీసే మల్టీ స్పెక్ట్రల్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. గంజాయి మొక్కలను గుర్తించేందుకు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో గూగుల్ సహాయం తీసుకుని గంజాయి సాగును గుర్తించనుంది. గంజాయిని సమూలంగా ధ్వంసం చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని అధికారులు తెలిపారు.

## నారావారిపల్లి చేరుకున్న చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి...

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలు గురువారం ఉదయం నారావారి పల్లి ముఖ్యమంత్రి స్వగృహం నందు నిర్వహించే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో పాల్గొనడానికి నారావారి పల్లి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే ఎస్. సి.వి. నాయుడు ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు స్వాగతం పలికారు.

## టీడీపీ సభ్యత్వం తీసుకున్న 52 లక్షల మంది

మొదటి పేజీ తరువాయి...

కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడిరచారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ. 140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడిరచారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ. 1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడిరచారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు

మొదటి పేజీ తరువాయి...

కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తదుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే, దానిర్ వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది. అలాగే తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేస్తూ ఈ కేసును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంను ఆశ్రయించారు.

## తెలంగాణలో భాజపా వేగంగా విస్తరిస్తోంది

మొదటి పేజీ తరువాయి...

సమావేశమై.. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశం ఫొటోలతో మోదీ 'ఎక్స్'లో తెలుగులో పోస్టు పెట్టారు. "తెలంగాణ భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం చాలా బాగా జరిగింది. రాష్ట్రంలో మా పార్టీ ఉనికి వేగంగా విస్తరిస్తోంది. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారు. భారాస దుష్టపాలన వల్ల కలిగిన భయంకరమైన జ్ఞాపకాలతో ఉన్నారు. ఎంతో ఆశతో భాజపా వైపు చూస్తున్నారు. కాంగ్రెస్, భారాస ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భాజపా తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుంది. మా కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారు" అని మోదీ పేర్కొన్నారు.

# అంగన్వాడీలకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ



**శ్రీకాకుళం, నవంబరు 27 (నిఘా న్యూస్):** అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏ.పి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ఆద్వర్యంలో బుధవారం పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావుకు లక్ష్మీనర్సుపేట మండలం రావిచంద్రి జంక్షన్ వద్ద యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు కె.వి.హేమలత. కె.లక్ష్మి మాట్లాడుతూ కొత్తూరు ఐ.సి.డి.యస్.ప్రోజెక్ట్ పరిధిలో హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల్లో విధుల్లో ఉంటూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ నలుగురు ఇటీవల అనారోగ్యంతో మరణించారని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం లేక అంగన్వాడీ కార్యకర్తలు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన అంగన్వాడీ కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ.20వేలు ఇవ్వాలని, గత సమ్మెకాలంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలకు రాష్ట్ర ప్రభుత్వం జిఓ లు విడుదల చేయాలని, కొత్తూరు ప్రోజెక్ట్ పరిదిలో ఇటీవల మరణించిన అంగన్వాడీ కార్యకర్తలు కుటుంబాలుకు ఆర్థిక సహాయం అందజేయాలని, అర్హులైన వారి కుటుంబ సభ్యులకు అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్స్ గా ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని శాసనసభ్యులు ఎంజీఆర్ కి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు సుదీప్త, సుభాషినీ, నిర్మల, లక్ష్మీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

## కిష్టయ్య 15వ వర్ధంతి పోస్టర్ ను ఆవిష్కరించిన బుర్ర మహేందర్



**రామంతాపూర్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతి సభను డిసెంబర్ 1న గ్రామ, మండల, జిల్లా కేంద్రాల్లో అమరవీరుల స్తూపాల వద్ద జరుపుతున్నట్లు రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం రామంతపూర్ ముదిరాజ్ సంఘం లో పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ డిసెంబరు 1వ తేదీ ఆదివారం హైదరాబాదులోని గన్ పార్క్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద సంస్కరణ సభ ఉంటుందని తెలిపారు. తెలంగాణ సాధన కోసం, సామాజిక న్యాయం కోసం పోలీస్ కిష్టయ్య తన ప్రాణాలను బలి ఇచ్చి ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. కిష్టయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బ్యాండ్ పై ఏర్పాటు చేయాలని, పోలీస్ రంగంలో ఉత్తమ సేవలు అందించే పోలీసులకు కిష్టయ్య పేరుతో అవార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ప్యాట మురళి కృష్ణ ముదిరాజ్, కటికల చంద్రకాంత్ ముదిరాజ్, గాజుల శివ కుమార్ ముదిరాజ్, కోరిమి చంద్ర మోహన్ ముదిరాజ్, పిసారి శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**మొవ్వ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మొవ్వ మండలంలో రైతుల పండించిన వరి పంట చాలా గ్రామాల్లో యంత్రాలతో మాసూలు చేయుచున్నారు. అన్ని గ్రామాలలో ప్రభుత్వం ద్వారా రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు మందకొడిగా సాగుతున్నది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతుకు అందక రైతులు నష్టపోతున్నారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ చాలా తక్కువ స్థాయిలో జరుగుచున్నది. వాతావరణం పరిస్థితులు దృష్ట్యా చాలామంది రైతులు పచ్చిధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం రైతులకు రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభించారు. మీ ధాన్యం మేము సేకరించి గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయింది. రైతు సేవా కేంద్రాలు వెలవెలబోతు అనేక గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి. రైతులకు సకాలంలో సంచులు, కాటా వేసిన తర్వాత వెంటనే మిల్లుకు తరలించడానికి లారీలు కొరత, అధికారుల అలసత్వం వంటి కారణాలతో రైతు గుండెలలో వాతావరణ పరిస్థితులు గుబెల్ పుట్టిస్తున్నాయి. వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడ్డానికి పరదాలు లేక రోడ్లమీద గుట్ల గుట్టలుగా ధాన్యం దర్శనమిస్తున్నాయి. సంచుల్లోకి నింపిన ధాన్యం బస్తాలు రోడ్ల మీదే రోజులు తరబడి నిలువ ఉంటున్నాయి. కావున సంబంధిత అధికారులు మండలంలో అన్ని గ్రామాలలో రైతులు నూర్పుళ్ళు చేసిన పత్తి గింజ నష్టపోకుండా వెంటనే యుద్ద ప్రతిపాదికన లారీలను పంపి రైస్ మిల్లులకు తరలించాలని ,ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో బుధవారం గ్రామాల్లో పర్యటించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

# కంటి శుక్లాలకు నాణ్యమైన వైద్య సేవలు

## కంటి వైద్య నిపుణులు డాక్టర్.గీతాంజలి



**వికారాబాద్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** కంటి శుక్లాలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు ఫాకో సర్జరీ చేసి కంటి శుక్లాలను తొలగించడం జరుగుతుందని కంటి వైద్య నిపుణులు డాక్టర్ మన్నం గీతాంజలి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, కంటి వైద్య విభాగం ప్రొఫెసర్ పద్మ ఆధ్వర్యంలో తనతోపాటు కంటి వైద్య నిపుణులు డాక్టర్ సునీత, డాక్టర్ కళావతి, డాక్టర్ ధ్రువ, డాక్టర్ పరమేష్ కంటి సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కంటి వైద్య విభాగంలో నెలకు 40 మంది వరకు కంటి శుక్లాలు ఉన్నవారికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఒక్కరోజులోనే వారు ఆరోగ్యవంతులు అవుతారని, వారు యధా విధంగా రోజు వారి చేసే పనులలో పాల్గొంటున్నారని వివరించారు. కుట్లు లేకుండా, కోత లేకుండా శుస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని వెల్లడించారు. కంటి శుక్లాలు ఉన్నవారు కంటి వైద్య విభాగాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శుక్లాలను నిర్లక్ష్యం చేస్తే కంటిలో ఒత్తిడి అధికమై గ్లాకోమా వ్యాధి వచ్చే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో శస్త్ర చికిత్స కష్టతరమవుతుందని వెల్లడించారు. చూపు సమస్య ఏర్పడుతుందని స్పష్టం చేశారు. కావున కంటి సమస్యలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు స్వరూప రాణి ఆర్, హేమదేవి మెర్సి, బాలనాగమ్మ, స్వరూప, సీత, పాల్గొన్నారు.

# ఈనెల 30న.. టిడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ మహాసభ



**కాప్రా, నవంబర్ 27 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మాత్రమే అని జాతీయ కౌన్సిల్ సభ్యులు వేంపల్లి పద్మారెడ్డి అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన, టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల రక్షణ బాధ్యతగా టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తున్నదని, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. మేడ్చల్ జిల్లా టిడబ్ల్యుఎఫ్ కోశాధికారి బెల్ది అశోక్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహాసభ కుషాయిగూడలో జరుగుతుందని, ఈ మహాసభలో గత కార్యక్రమాలు సమీక్షించుకొని, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకుంటామని, నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామని వారు తెలిపారు. ఈ మహాసభకు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు హాజరవుతారన్నారు. కావున ఉప్పల్ నియోజకవర్గం లోని జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నర్సింహులు, యావపురం రవి, సభ్యులు కె.వెంకటేష్, రామచంద్రమూర్తి, డి.శ్రీనివాసరావు, నిరంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**ఉప్పల్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బండారి లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

# భగీరథుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిఎంఆర్



**గుమ్మడిదల, నవంబర్ 27 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు గ్రామంలో మూడు లక్షల 50 వేల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన మహర్షి భగీరథుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు.. హాజరైన మాజీ సర్పంచ్ రాజశేఖర్, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.


# ఘనంగా బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు



**నాచారం, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు నాచారంలోని ఏ ఎన్ ఆర్ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని భారత కార్పొరేటర్లు శాంతి, శేఖర్ , శిరీష రెడ్డి, ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గం పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలసి నాచారం ప్రధాన రహదారిపై మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మాటతో పూలు బొకేలు, శాలువాలు కాకుండా పుస్తకాలు తీసుకురావాలని తెలియజేయడంతో చాలా వరకు అభిమానులు పుస్తకాలు తదితర సామాగ్రి అందజేయడం జరిగింది.

# మండల ప్రజా పరిషత్ గా నిజాంపేట్


## కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీటీసీ సబితా రెడ్డి



**నిజాంపేట్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ గ్రామం లో రెవెన్యూ మండలాన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంగా ఏర్పాటు అయినందున మాజీ ఎంపీటీసీ సబితా రెడ్డి మాట్లాడుతూ నిజాంపేట్ రెవెన్యూ మండలాన్ని ప్రజా పరిషత్తుగా ఏర్పాటు అయినందున నిజాంపేట్ కు ఎంపీడీవో, ఎంపీఓ అధికారులే మన నిజాంపేట్ కి వస్తారు. తెలంగాణ ప్రభుత్వం మండల ప్రజా పరిషత్ గా ఉత్తర్వులు జారీ అయిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ కి శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డికి జహీరాబాద్ పార్లమెంట్ సురేష్ కుమార్ శెట్కార్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిజాంపేట్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధా కృష్ణ మాజీ ఎంపిటిసి రాములు, ముషీకిన్ పటేల్ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పండుగు కిష్టయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఉంటేనే నిర్మాణాలు చేపట్టాలి

## తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా సరే నూతన గృహ నిర్మాణాలు చేపట్ట దలచిన గృహాల నిర్మాణ యజమానులు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత కాగితాలతో ముందుగా అనుమతిని పొందిన పిదప గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచనప్రాయంగా తెలిపారు. అలాకాకుండా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చట్టం నిబంధనలను ఉల్లంఘించిన మున్సిపల్ సెక్షన్ల ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.




ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ వేడుకలకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా గజమాలతో సత్కరించారు.

*-చిలుకానగర్, నవంబర్ 27 (నిఘా న్యూస్):*

# శ్రీకాళహస్తి కాపునాడు అధ్యక్షుడిగా గరికపాటి



**శ్రీకాళహస్తి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని శ్రీహరి కళ్యాణమండపం నందు గరికిపాటి చంద్ర సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ శ్రీ కాళహస్తి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడుగా నియమితుడైన గరికిపాటి చంద్రకు అభినందనలు తెలియజేశారు, కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కాపు సోదరులతో కలసి కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. గత ఎన్నికలలో కూటమి విజయానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ విధంగా కృషి చేశారో అదే విధంగా కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడుగా నియమితులైన గరికిపాటి చంద్ర నియోజకవర్గంలోని కాపు కులస్తుల అభ్యనతికై కృషీ చేయాలనీ కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు వజ్రాల కిషోర్ బిజెపి నాయకుడు అమర్నాథ్ సుబ్రహ్మణ్యం ఢిల్లీ బాబు వాసు తదితరులు పాల్గొన్నారు.

# పోటు ప్రసాద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, నవంబర్ 27 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విచారం వ్యక్తం చేస్తూ బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ప్రజల సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రాణంపెట్టిన పోటు ప్రసాద్ ఒక ఆదర్శ నాయకుడిగా గుర్తుండిపోతారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన ఆయన ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారని,ఖమ్మం జిల్లాను చైతన్యవంతంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి చిరస్మరణీయమని నామ కొనియాడారు. ఇలాంటి నాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా సంఘాలకు తీరని లోటు అని అభివర్ణించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# డిసెంబర్ 1న.. షాది ఖానాలో ఉచిత ఆరోగ్య శిబిరం

**ప్రొద్దుటూరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** సద్భావన సేవా సంఘం మన ప్రజా సేవా సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నామని సద్భావన సేవా సంఘం, మన ప్రజా సేవా సమితి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 1 టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ దగ్గర ముబారక్ షాదీఖానాలో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు డిఎస్పి భక్తవత్సలం విచ్చేస్తుండగా, శిబిరంలో డాక్టర్లు వి.సి. లోకేష్ కుమార్, తోట శ్రీకాంత్ శ్యామనాజ ఇశ్రా అలీ, భారత్ డయాగ్నోస్టిక్స్ టెక్నీషియన్స్ ఇబ్రహీమ్, ఖాశిం పాల్గొంటారని వివరించారు. బిపి షుగర్, జనరల్ చెకప్, చిన్నపిల్లలకు ఆరోగ్య సలహాలు, సూచనలు ఉచిత మందుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. కావున ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో మీకు కావలసిన చికిత్స, ఆరోగ్య సలహాలు తగిన మందులను తీసుకోవాలని కోరారు.

# రామడుగును ఆగం చేస్తున్న కోతులు

- కుంపులుగా ఇండ్లలోకి చొరబడి చిందర వందర చేస్తున్న కోతులు
- ఇండ్లలోంచి బయటికి వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు



**రామడుగు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడదతో గ్రామస్తులు పెంబేలెత్తుతున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిలో వందల సంఖ్యలో కోతులు వచ్చి ఇంట్లోని సామాగ్రి ఎంత ధ్వంసం చేస్తున్నాయి. ఇదే కాకుండా గతంలో పలువురు గ్రామస్తులకు కోతుల వల్ల తీవ్ర ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ఉదయం లేచిన నుండి రాత్రి వరకు కోతుల వల్ల ఎన్ని ఇబ్బందులు ఎదురవుతాయోనని భయభ్రాంతులకు గురి చెందుతూ ప్రజలు అనునిత్యం బాధలు అనుభవిస్తున్నారు. ఈ కోతుల బాధనుండి తమకు ఉపశమనం కలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నారాయణపేట జిల్లా నర్వ మండలం కాల్వల గ్రామంలో బీజేపీ ప్రాథమిక సభ్యత్వం చేయిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి, భూత్ అధ్యక్షుడు అంజయ్య, అంజిరెడ్డి, గుండారెడ్డి, కిష్టప్ప, సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

*-నారాయణపేట, నవంబర్ 27 (నిఘా న్యూస్):*

## పేద విద్యార్థికి హైకోర్ట్ లో ఊరట

### హైకోర్టు న్యాయవాది మద్దిరాల విష్ణు వర్ధన్ రెడ్డి



**పెబ్బేరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పరమేష్ 2015లో అసిస్టెంట్ ఇంజినీర్ పోస్ట్ కు వ్రాత పరీక్షలో ర్యాంకు సాధించిన ఉద్యోగం రాలేదు, ఇట్టి విషయంపై హైకోర్టు న్యాయవాది మద్దిరాల విష్ణు వర్ధన్ రెడ్డి వనపర్తి వాసిని సంప్రదిచగా, హై కోర్టులో రిట్ పిటిషన్ దాకలు చేసి కోర్టులో వాదించగా, బుదవారం కోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయడమే గాక నాలుగు వారాల లోగ సదరు విద్యార్థి అప్లికేషన్ ను కన్సిడర్ చేయాలనీ ఆర్డర్ ఇస్తూ కౌంటర్ దాకలుకు గడువు ఇవ్వడం జరిగిందని హైకోర్టు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సదరు వెంకటాపురం గ్రామానికి చెందిన పరమేష్ తమకు ఆర్డర్ ఇప్పించిన న్యాయవాదికి కృతజ్ఞతలు తెలియచేశారు. పేదరికంలో ఉన్న విద్యార్థికి కోర్టులో ఉత్తర్వులు జారీ చేసి న్యాయం చేసిన న్యాయవాదిని పలువురు ప్రముఖులు అభినందించారు. ముందు ముందు మరింత మంది పేద విద్యార్థులకు న్యాయ సహాయం అందించాలని కోరారు.

## హయత్ నగర్ లో వ్యక్తి అదృశ్యం



**హయత్ నగర్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఎల్బీనగర్ నియోజకవర్గంలో రోజురోజుకు అధికమవుతున్న అదృశ్యాల సంఖ్య. అదృశ్యాలు ఆత్మహత్యల వల్ల కాలనీలలో పలు కుటుంబ సభ్యుల మధ్య భయాందోళనలు. ప్రభుత్వము పోలీసుల హెచ్చరికలు సైతం పట్టించుకోని ప్రజలు. హయత్ నగర్ పోలీసుల కథనం ప్రకారం హయత్ నగర్ కు చెందిన రత్లావత్ తారాసింగ్ (22) కాగా వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. తారా సింగ్ అనే యువకుడికి సంవత్సరం క్రితం పార్వతితో వివాహం జరిగిందని వారి ఇరువురికి ఒక పాప జన్మించిందని ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం హయత్ నగర్ లోని గ్రీన్ సిటీ కాలనీలో వారు నివాసం ఉంటున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం తారసింగ్ తల్లి మగ్లీతో చిన్న గొడవ కారణంగా మనస్తాపం చెంది తన భార్య పార్వతిని వాళ్ళ తల్లి ఇంటికి వెళ్ళమని చెప్పడం జరిగింది. భార్యను పుట్టింటికి వెళ్ళమని చెప్పిన తారాసింగ్ తన ఇంట్లో నుండి ఆటో తీసుకొని వెళ్ళిపోవడం జరిగింది. ఉదయం వెళ్లిన కొద్ది సమయానికే తన భార్య ఫోనుకి వాట్సాప్ ద్వారా పాయిజన్ బాటిల్ ఫోటోను పంపించి నేను విషం తాగి చనిపోతున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడం జరిగిందన్న ఎస్ఐ.తారసింగ్ ఫోన్ సమాచారం వల్ల భయకంపితులు లైన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదని వివరించారు. తారసింగ్ భార్య పార్వతి పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న హయత్ నగర్ పోలీసులు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన తహసిల్దార్






**నిజాంపేట్, నవంబరు 27 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా బాచేపల్లిలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను కస్మికంగా తనిఖీ చేసిన నిజాంపేట్ తహసిల్దార్ నాగజ్యోతి, వంటశాల తాగు నీరు పరిశీలించి పిల్లలకి నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఆర్ఐ జాన్సన్ ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు.**

*-అంబర్ పేట, నవంబర్ 27 (నిఘా న్యూస్):*

# ప్రభుత్వం మారింది, అభివృది కుంటు పడింది

- గత ప్రభుత్వంలో 30 వార్డుల అభివృద్ధికి 100 కోట్లు
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు
- ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు
- హాజరైన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంగారెడ్డి నియోజక వర్గ అభివృద్ధి అధిక నిధులు తెచ్చామని ,30 వార్డు అభివృద్ధికి 100 కోట్లు అనుమతులు తేవడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం 30 వార్డులో మహాత్మా జ్యోతి రావు పులే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారింది పట్టణ వార్డులో సమస్యలు పెరిగి పోయని తెలిపారు. పూలే సేవలను మరువలేనివి కొనియాడరు. జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం అభ్యున్నతికి చేసిన సేవలను



స్మరించుకున్నారు. పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. 30వ వార్డులో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం, బిఆర్ఎస్ ప్రభుత్వం లో వార్డు అభివృద్ధికి రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, క ఆ నిధులు క్యాన్సల్ అయ్యాయని తెలిపారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం, ప్రత్యేక సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం కాలని వాసులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, విజయేందర్ రెడ్డి, అనంతయ్య, బిరయ్య యాదవ్, ఆంజనేయులు, అన్వర్ లతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొనడం, వార్డు సమస్యలపై హామీ సంగారెడ్డి పట్టణంలోని 30వ వార్డులో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై పూలే విగ్రహానికి కాలనీ వాసులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. పూలే సేవలను కొనియాడిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం మరియు అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. వార్డు సమస్యలపై చర్చ 30వ వార్డులో తలెత్తిన సమస్యలపై మాట్లాడుతూ గతంలో వార్డు అభివృద్ధికి రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేయించామని, కానీ ప్రభుత్వం మారడంతో ఆ నిధులు క్యాన్సల్ అయ్యాయని వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం, ప్రత్యేక సహకారం అందిస్తామని వార్డు సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బి అర్ ఎస్ పార్టీ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, విజయేందర్ రెడ్డి, అనంతయ్య, బిరయ్య యాదవ్, ఆంజనేయులు, అన్వర్ లతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం కరదీపిక విడుదల చేసిన కలెక్టర్



**సంగారెడ్డి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** జిల్లా ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంపై అవగాహన పెంచే ఉద్దేశంతో రూపొందించిన ప్రజా ఆరోగ్యం కరదీపికను బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కరదీపికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా అధికారులు తమ సేవలలో వినియోగించి ప్రజలకు ఆరోగ్య సంబంధిత సేవలను మరింత మెరుగ్గా అందించాలని సూచించారు. ఈ కరదీపికలో వివిధ ఆరోగ్య పథకాలపై విస్తృతమైన సమాచారం పొందుపరచబడింది. వీటిలో జాతీయ ఆరోగ్య మిషన్, జనని సురక్ష యోజన, పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సేవలు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి నిరోధక కార్యక్రమాలు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలు ప్రాముఖ్యంగా ఉన్నాయి. అలాగే, ఊపిరితిత్తుల వ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, క్యాన్సర్, రేబిస్, దంతవ్యాధులు, ప్రథమ చికిత్స, యోగ వంటి అంశాల పై అవగాహన పెంచే సూచనలు అందులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.గాయత్రి దేవి, డాక్టర్ శశాంక్ (డి ఐ ఓ), ఎం.ప్రసాద్, రవి, శశి (చందు) ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కరదీపిక ద్వారా ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యమని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు.

# జువైనల్ పిల్లల కోసం స్టెమ్ ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్




### వృత్తి విద్యా కోర్సుల శిక్షణ, ప్రొఫెషనల్ సర్టిఫికేట్ల అందజేత

**హైదరాబాద్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** యంగిస్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎస్ఆర్ చొరవతో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జువైనల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్, తెలంగాణ స్టేట్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్(టీ-సిగ్) సహకారంతో నగరంలో ప్రభుత్వ ప్రత్యేక గృహంలో జువైనల్ రీహబిలిటేషన్ కోసం ప్రతిష్టాత్మకంగా స్టెమ్ ల్యాబ్, మల్టీపర్పస్ కోర్ట్‌ను ప్రారంభించారు. విభిన్న కారణాలతో జువైనల్ హెూమ్స్‌లో చేరిన పిల్లల ఉత్తమ భవిష్యత్ కోసం, వారికి సహకారం అందించడం కోసం ఈ వేదికను రూపొందించారు. ఇందులో స్పోర్ట్స్, థియేటర్ వంటి నిర్మాణాత్మక వినోద కార్యకలాపాలతో పాటుగా ఫోటోగ్రఫీ, ప్రొఫెషనల్ హెయిర్ కటింగ్, కౌన్సెలింగ్, హాస్పిటాలిటీ, హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సు, టెక్నాలజీ తదితర అం?శాల్లో వృత్తిపరమైన శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వేడుకలో భాగంగా చిన్నారుల నైపుణ్యాలను చూసిన మహిళా, శిశు సంక్షేమ శాఖ, జువెనైల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్, వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ డైరెక్టర్ ఎ.కాంతి వెస్లీ పిల్లలను, దీనికి కారణమైన యంగిస్తాన్ ఫౌండేషన్, బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్(టీ సిగ్) డైరెక్టర్ అర్చన సురేష్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ స్టాఫ్ డిప్యూటీ డైరెక్టర్ డా.మీర్జా రజా అలీ బేగ్, బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్, సెంటర్ హెడ్ అమ్జద్ ఖాన్ పటాన్ పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద గీతంకు ఐటీసీ ప్రశంసలు



పటాన్ చెరు, నవంబర్ 27 (నిఘా న్యూస్): చెత్త నుంచి సంపద పేరిట' గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ చేపట్టిన పర్యావరణ హిత చర్యలను ప్రశంసిస్తూ ప్రముఖ బహుళజాతి కంపెనీ ఐటీసీ లిమిటెడ్ ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందజేసింది. గీతంలో వినియోగించిన (వృధా) కాగితం, పుస్తకాలను ఒకచోట చేర్చి, వాటిని పునర్వినియోగం కోసం ప్రతియేటా ఐటీసీకి పంపడం ఆనవాయితీగా వస్తోంది. అలా 2023-24 సంవత్సరంలో 9,380 కిలోల కాగితపు వ్యర్థాలను పునర్వినియోగం కోసం పంపగా, తద్వారా ఏడు క్యూబిక్ మీటర్ల పల్లపు స్థలం, 65,525 కిలోల నీరు, 37,443 యూనిట్ల విద్యుత్, 11 మీటర్ల కర్బన ఉద్గారాలు (కార్బన్ డై ఆక్సైడ్) తగ్గడానికి గీతం సహకరించినట్టు ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు. ఈ అవార్డును ఐటీసీ లిమిటెడ్ పేపర్ బోర్డ్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ (హెచ్ఆర్ అండ్ సీఎస్ఆర్) సిబ్ శంకర్ బందోపాధ్యాయ, ఎంఏఆర్ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.మురళి స్వయంగా సంతకం చేసి ఇవ్వడం విశేషం. స్థిరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంలో గీతం చురుకైన పాత్రను గుర్తించడం తమకు గర్వకారణమని బందోపాధ్యాయ వ్యాఖ్యానించారు. రీసైక్లింగ్ (పునర్ వినియోగం), పర్యావరణ పరిరక్షణ పట్ల గీతం అంకితభావం ఐటీసీ వావ్ స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తుందని, ఇది మనదేశాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంగా మార్చడానికి దశాబ్ద కాలం తాము చేస్తున్న కృషికి ఊతమిస్తోందన్నారు. ఐటీసీ వావ్ అనేది వ్యర్థాలు ఉత్పత్తయ్యే చోటే వాటిని తడి, పొడి చెత్తగా విభజించి, పునర్ వినియోగం, పునరుద్ధరణ ద్వారా ఘన వ్యర్థాలను నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక మార్గదర్శక కార్యక్రమంగా బందోపాధ్యాయ వివరించారు. దాదాపు దశాబ్ద కాలంగా ఐటీసీ గ్రూపు బెంగళూరు, మైసూరు, హైదరాబాదు, కోయంబత్తూర్, చెన్నై, ఢిల్లీతో సహా ప్రధాన నగరాలలో సుస్థిరత కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని, దాదాపుగా యేడాదికి 64 వేల మెట్రిక్ టన్నుల పొడి వ్యర్థాలను సేకరిస్తోందని తెలిపారు. తద్వారా 17,750 మందికి పైగా వ్యర్థ పదార్థాల నిర్వహణ దారులకు స్థిరమైన జీవనోపాధిని కల్పిస్తోందని, 57 లక్షల మంది బడికెళ్లే బాలల్లో దీనిపై చైతన్యం తీసుకొచ్చామని, దాదాపుగా 2.2 కోట్ల మంది పౌరులు వ్యర్థాల నిర్వహణలో స్థిరమైన పద్ధతులను అవలంబిస్తున్నట్టు బందోపాధ్యాయ పేర్కొన్నారు. తమ ఈ చొరవ పచ్చదనం, పరిశుభ్రమైన భవిష్యత్తు కోసమేనని ఆయన స్పష్టం చేశారు.



**పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో కోతుల బెడద ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బుధవారం కోతులను పట్టే వారిని రప్పించిన స్థానిక వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి 175 కోతులను పట్టించి వాటిని నల్లమల అడవుల్లో వదిలి పెట్టేలా చర్యలు తీసుకుని కోతుల బెడద లేకుండా చేశారు.**

*-అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 27 (నిఘా న్యూస్):*

## అనాధ వృద్ధులకు చిరునామా స్పందన



**రామడుగు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** అనాధ వృద్ధుల ఆశ్రయానికి ఆ శరణాలయం చిరునామా. అలాంటి అనాధాశ్రయంలో పిల్లలు ఉండి కూడా అనాధలుగా మరణించిన తల్లిదండ్రులెందరో, అదే రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్పందన అనాధ వృద్ధాశ్రమం. వివరాల్లోకి వెళితే రామడుగు మండలం వెలిచాల గ్రామంలో మంచికట్ల శ్రీనివాస్ అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా స్పందన అనే పేరుతో వృద్ధుల ఆశ్రమం నిర్వహిస్తున్నారు. కాగా గత సంవత్సర కాలంగా వీరి ఆశ్రమంలో ఉంటున్న చిగురు మామిడి మండల కేంద్రానికి చెందిన రెండు కళ్ళ చూపులు కోల్పోయిన కుంట్ల దేవక్క అనే అనాధ వృద్ధురాలు గత నాలుగైదు రోజులుగా ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం మరణించారు. దీంతో ఆమెకు ఎవరు లేక పోవడంతో వృద్ధాశ్రమ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ తన చేతులతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎవరూ లేని అనాధకు అన్నీ తానై అంత్యక్రియ నిర్వహించిన శ్రీనివాస్ ను ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

## రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా జవ్వాజి



**రామడుగు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వన్నారం గ్రామానికి చెందిన జవ్వాజి హరీష్ ని నియమిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మండలంలో పార్టీ పటిష్టతకు అందరినీ కలుపుకుంటూ కార్యక్రమాలు చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## గుండెపోటుతో బిజెపి నాయకుని మృతి



**రామడుగు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన సమాచారం బుధవారం తెల్లవారుజామున గుండె నొప్పిగా ఉందని చెప్పడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స అందిస్తుండగా గుండెపోటుతో మృతి చెందినట్టు వైద్యులు తెలిపారని అన్నారు. అనంతరం వారి స్వగ్రామంలోని ఇంటికి తరలించగా చొప్పదండి మాజీ శాసనసభ్యులు బొడిగ శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి తోపాటు బిజెపి శ్రేణులు తరలివచ్చి వారి కుటుంబాన్ని ఓదార్చారు. అకస్మాత్తుగా గుండెపోటుతో శ్రీనివాస్ గౌడ్ మరణించడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బిజెపిలో విస్తృతంగా సేవలు అందించిన శ్రీనివాస్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ గా పనిచేశారు. మండలంలో అందరికీ సౌమ్యుడిగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్న శ్రీనివాస్ మరణించడంతో మండల బిజెపి కార్యకర్తలు, సన్నిహితులు విషాదంలో మునిగారు.

# కమ్యూనిస్టు ఉద్యమ నేత పోటు ప్రసాద్ మృతి

## సంతాపం ప్రకటించిన మంత్రులు, వివిధ పార్టీల నేతలు





**ఖమ్మం, నవంబర్ 27 (నిఘా న్యూస్):** నిష్కలంక ప్రజా నాయకునిగా అసలైన కమ్యూనిస్టుకు నిర్వచనంగా చెప్పుకునే ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ సారథి, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,(64)బుధవారం ఉదయం వాకింగ్ చేస్తూ గుండెపోటు రావడంతో అక్కడిక్కడే కుప్పకులాడు స్నేహితులు ప్రాథమిక చికిత్స అందిద్దామనుకునేలోపు ఆయన మరణించారు. ప్రసాద్ కి భార్య,ఒక కుమారుడు ఉన్నారు.ఉమ్మడి నల్లగొండజిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం (వెలిదండ) గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో 1సెప్టెంబర్ 1960 లో పోటు రాఘవయ్య, సక్కుబాయి దంపతులకు జన్మించారు.పోటు ప్రసాద్ నాయనమ్మ యర్రమ్మ కమ్యూనిస్టు ఉద్యమంలో కాకలు తీరిన మహిళగా ఖ్యాతి గడించింది. ఆమె వారసత్వాన్ని అందుకున్న ప్రసాద్ తండ్రి రాఘవయ్య సాయుధ పోరాటంలో వీరోచిత పాత్ర నిర్వహించారు. నాయనమ్మ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రసాద్ విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీ భావజాలాన్ని పునికి పుచ్యుకున్నారు. ఏఐఎస్ఎఫ్ లో చురుకైన పాత్ర నిర్వహిస్తూ ఖమ్మంలోని సిద్దారెడ్డి కళాశాలలో డిగ్రిపూర్తి చేశారు. ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర నాయకునిగా పనిచేసి అంచెలంచలుగా ఎదిగారు. సుదీర్ఘకాలంపాటు ట్రేడ్ యూనియన్ రంగంలో పనిచేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ సమితిసభ్యునిగా పనిచేస్తూ సంఘటిత, అసంఘటిత రంగంలో బలమైన కార్మిక ఉద్యమాన్ని ప్రసాద్ నిర్మించారు. నిస్వార్థంతో పనిచేసే తత్వం,కలుపుకోలు గుణం, ఉన్నది ఉన్నట్లు సూటిగా మాట్లాడే తత్వం ప్రసాద్ ను ఒక బలమైన నాయకునిగా తయారు చేయడంతో పాటు ఆయనకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఏర్పడేలా చేసింది. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పోటు ప్రసాద్ ను గౌరవించడమే కాదు. ఆయన మాటకు విలువనిచ్చేవారు. ఎర్ర జెండా పట్ల తనకున్న అభిమానాన్ని నిరంతరం చాటారు. 2020 ఫిబ్రవరి 18వ తేదీన ఖమ్మం జిల్లా సి.పి.ఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2022 ఆగస్టు 5,6, 7తేదీలలో వైరా లో జరిగిన జిల్లా మహాసభలో మరోసారి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రజా ఉద్యమ నిర్మాణంలోను, ప్రజా సంఘాల నిర్మాణంలోను ప్రసాద్ లో ఓ ప్రత్యేకత ఉండేది. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల బలోపేతానికి సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. పార్టీ శతవసంతాల సందర్భంగా ఖమ్మం జిల్లాలో వేడుకల నిర్వహణ అన్నింటికి మించి శత వసంత సంబురాలకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేస్తున్న తరుణంలో ఆయన హఠాన్మరణం పొందారు. తుది శాశ్వతవరకు కమ్యూనిస్టుగా జీవించారు.ప్రసాద్ సోదరి పోటు కళావతి మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలుగా పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లా పార్టీ కార్యవర్గసభ్యులుగా ఉన్నారు. సోదరుడు రమేష్ ఎ.ఐ.టి.యు.సి.నాయకునిగా పనిచేసి గుండె పోటుతో మరణించారు. మరో సోదరుడు పూర్ణచంద్రరావు కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తున్నాడు. పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులు ఎక్కడున్నా సగౌరవంగా తాము కమ్యూనిస్టులమని చెప్పుకొని ఉద్యమంలో ముందు నడుస్తారు. పలువురి నివాళి పోటు ప్రసాద్ అకాలమరణం ఖమ్మం జిల్లా రాజకీయ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసింది. నిరంతరం ప్రజా ఉద్యమాలలో ఉండే ప్రసాద్ గుండె పోటుతో మరణించారనే వార్తతో పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రసాద్ పార్థీవ దేహంపై సి.పి.ఐ.సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అరుణపతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం ప్రసాద్ మరణంతో నిజమైన కమ్యూనిస్టును కోల్పోయిందన్నారు. ప్రసాద్ మరణం జిల్లా కమ్యూనిస్టు ఉద్యామానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సి.పి.ఎం.రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర నాయకులు ఎస్.వీరయ్య, పి.సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, న్యూ.డె.రాష్ట్రకార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, ఎం.ఎల్.పార్టీ ప్రముఖులు అవులూరి మధు, గుర్రం అచ్చయ్య, ఆవుల అశోక్, రామయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, మాజీ ఎం.ఎస్.సి. బాలసాని లక్ష్మీనారాయణ,సి.పి.ఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్.కె.సాబీర్ పాషా,గన్నా చంద్రశేఖర్,దండి సురేష్ విద్యాసంస్థల యాజమాన్యాలు, గ్రానైట్ అసోసియేషన్స్ ప్రముఖ వైద్యులు డాక్టర్.పి.గోర్కీ, డాక్టర్ వై.ప్రసాద్, డాక్టర్ భార్గవి,డాక్టర్ యలమంచలి రవీంద్రనాద్, న్యాయవాదులు, ప్రజా సంఘాల బాధ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. పలువురి సంతాపం పోటప్రసాద్ మృతిపట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎం.పి.లు రేణుకా చౌదరి,వద్దిరాజు రవిచంద్ర, రామసహాయం రఘురామరెడ్డి,ఎం.ఎల్.ఎలు ప్రముఖ సంగీత దర్శకులు వందే మాతరం శ్రీనివాస్,పలువురు జర్నలిస్టులున్నారు. సిపిఐ నారాయణ సంతాపం పోటు ప్రసాద్ మృతిపట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిబద్ధతగలిగిన కమ్యూనిస్టును కోల్పోయారన్నారు.అమెరికాలో ఉన్న నారాయణ పోటు ప్రసాద్ కుమారుడు స్వాతిక్ తో మాట్లాడి మనోధైర్యం కల్పించారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### మండల ప్రజా పరిషత్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి శేఖర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అజెండాలోని అంశాల మీద చర్చించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత మండల అధికారులకు,పంచాయతీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జేష్టాది శారద, జెడ్పీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచ్లు, మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పూజలో పాల్గొన్న శ్రీరాములు యాదవ్



**పహాడీషరీఫ్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ గ్రామంలో రూప్ సింగ్ మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత గౌడ్, కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజామోని రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్, శ్రీధర్ గౌడ్ బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నేరాల కు సంబంధించిన రికార్డులు సైతం పరిశీలించారు. నేరాలకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే నెల డిసెంబర్ 14వ తేదీన లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. లోక్ అదాలత్ లో ఆయా కేసులకు సంబంధించిన పలువురు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ పేట ఎస్సై శంకర్, ఏఎస్ఐ విట్టల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

### కొర్విచేడ్ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి



**తాండూరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని కొర్విచేడ్ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందం విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ 63 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నలుగురు విద్యార్థులకు మెరుగైన వైద్యం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న అర్బన్ కాలని రోడ్డు



**దమ్మపేట, నవంబర్ 27 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలోని అర్బన్ కాలనీకి వెళ్ళేలో దారి వెంబడి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందటంతో స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధాన రహదారి ఆనుకొని అర్బన్ కాలని వైపుగా ఉన్న రోడ్డులో మొదటి చప్ట వద్ద మురికినీరు నిలిచిపోవడం అక్కడే వ్యర్థపదార్థాలు, పడేస్తుండటంతో అటువైపుగా వెళ్లే పాదచారులు వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.రోడ్డుకు దూరంగా వ్యర్థాలను పడేయాలని మురికికాలువ శుభ్రం చేయాలని పంచాయితీ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## మహా పాద యాత్రకు తరలి వెళ్తున్న ఉద్యమకారులు



### తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి

**వలిగొండ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం కరీంనగర్ జిల్లాలో నిర్వహించు తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర కు తరలి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారులు. కరీంనగర్ జిల్లాలో రెండు రోజులు నిర్వహించి మహా పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు వేలాది తెలంగాణ ఉద్యమ కారులతో మహా పాదయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ మహా పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారులందరూ ఈ మహా పాదయాత్రను నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్దేశంతో కరీంనగర్ నుండి వేములవాడ వరకు మహా పాదయాత్ర కు వేలాదిమంది తెలంగాణ ఉద్యమకారుల మహాపాదయాత్రను తెలంగాణ ఉద్యమకారులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడానికి కాలయాపన చేయడం వలన కరీంనగర్ జిల్లాలో ఈ మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ మహా పాదయాత్రను రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాపాదయాత్ర విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతను చాటి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చుకొనుట కొరకు ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య, తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గందమల్ల బాలయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు గందమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్, బత్తిని రవి, మల్లం వెంకటేశం, యూసుఫ్, బత్తిని సహదేవ్, శీలం తదితర తెలంగాణ వాదులు ఈ పాదయాత్రకు తరలి వెళ్తున్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి



### జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, నవంబరు 27 (నిఘా న్యూస్):** బాల్య వివాహాలను నిర్మూలించడమే ప్రధాన లక్ష్యమని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి తెలిపారు. బుధవారం ఢిల్లీ నుండి ఆమె వర్చువల్ విధానంలో నిర్వహించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమానికి శ్రీకాకుళం ఎన్ఐసి నుండి జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణా దేవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాల్య వివాహ ముక్త్ భారత్ లక్ష్యం అన్నారు. పిల్లలు ఎదగడానికి, వృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణం అవసరమన్నారు. దేశ వ్యాప్తంగా బాల్య వివాహాలను నిర్మూలించడానికి, ప్రయత్నాలను ముమ్మరం చేయడంలో భాగంగా కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి చేతుల మీదుగా బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు నిర్మూలనకు అసాధారణ కృషి చేసిన కొందరు వ్యక్తులతో, బాల్య వివాహాలు ఎదుర్కోని విజయం పొందిన ఎంపిక చేసిన 9 మంది పిల్లలతో వర్చువల్ గా వారి అనుభావలను కేంద్ర మంత్రితో మాట్లాడారు. బాల్యవివాహాలు ఎదుర్కోవడంలో వారి విజయాల గురించి మాట్లాడటానికి ఎంపిక చేసిన 9 మంది పిల్లలలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేట గ్రామానికి చెందిన బుచ్చ రమణమ్మతో మంత్రి వర్చువల్ గా మాట్లాడారు. బుచ్చ రమణమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తనకు 14 సంవత్సరాల వయస్సులో వివాహం చేశారని, సదరు విషయం సమగ్ర బాలల పరిరక్షణ విభాగం, శ్రీకాకుళం వారికీ తెలిసి తన తల్లిదండ్రులకు పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించి వివాహంను రద్దు చేయించారని, ప్రస్తుతం బి.టెక్ చదువు పూర్తీ చేసుకొని, ఐటి సొల్యూషన్ కంపెనీ, హైదరాబాద్లో జాబ్ చేస్తూ, మరెంతో మంది బాలికలకు తన అనుభవాల ను పంచుకుంటూ, బాల్య వివాహాలు నిర్మూలనకు తనవంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ హాజరైన అందరితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు దేశంలో ఒక పెద్ద సమస్య ఈ సమస్యను ఆదిగమించడానికి అందరి సహకారం అవసరమన్నారు. బాల్య వివాహల కారణంగా వారి జీవితాల్లో పెను మార్పులు ఉత్పన్నమవుతాయ న్నారు. ఈ వర్చువల్ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి శాంతిశ్రీ, పిఓ ఎం.మల్లేశ్వర రావు, పి ఓ ఐ.ఎల్.నాయుడు వివిధ కళాశాలల నుండి విద్యార్థినులు, ఒన్ స్టాప్ సెంటర్ కోఆర్డినేటర్ హిమబిందు, కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరైయారు.

## టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు రక్షణ



**ప్రొద్దుటూరు, నవంబర్ 27 (నిఘాన్యూస్):** టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు రక్షణ అని మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు ప్రజలకు పలు ఉపయోగాలున్నాయని భీమా సౌకర్యంతో పాటు కుటుంభాలకు తగిన సహాయాలు తెలుగుదేశం పార్టీ నుండి అందుతాయని ఆమె తెలిపారు. 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని వివరించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు.. స్టేజి పోడియం బహుకరణ

### అయ్యప్ప స్వాములకు అన్నదానం





**వలిగొండ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు" స్టేజ్ పోడియం"ను క్రీ.శే.మహబూబ్ ఆలీ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎండి జహాంగీర్ బాబా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అంద జేశారు. అనంతరం టేకులసోమారం గ్రామ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నారగొని శేఖర్, నారగొని వెంకటేష్, నారగొని రాజు, బొల్లెపల్లి వినయ్, తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో భాగంగా అలీకేఫ్-గోల్నాక జిందాతిలస్మాత్ మార్గంలో అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డుకిరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఫుట్ పాత్ ను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ ట్రాఫిక్ డిసిపి అశోక్ కుమార్, ఏ సి పి సంపత్ కుమార్, ఇన్స్పెక్టర్లు లెనిన్ బాబు, శ్రీనివాస్, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

*-అంబర్ పేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):*

## విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

### జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని, తదితర వ్యాధి లక్షణాలు ఉన్న విద్యార్థులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ కు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయానికి పర్యటించి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణతో సమావేశం అయినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకునే విధంగా వారిని చైతన్య పరచాలని వెల్లడించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు, తదితర జిల్లా ప్రోగ్రాం అధికారులు ఉన్నారు.

## నాగిరెడ్డి పాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**బెల్లంకొండ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ 2024లో చిరు సంచుల ప్రదర్శన లో భాగంగా తిప్పిరెడ్డికిచ్చా రెడ్డి పొలంలో వేసినటువంటి వరి మినీ కిట్ ఆర్ జి ఎల్ 7034 వరి వంగడాన్ని పరిశీలించారు. ఈ వంగడం జులై 28 న నారు పోసి ఆగష్టు 18 న నాటు వేయడం అయినది. నేటికి 120 రోజులు అయినది, పైరు 120 సెంటి మీటర్ ల ఎత్తు, ఆకు పొడవు 18 సెంటి మీటర్స్, 2.5 సెంటి మీటర్ల వెడల్పు కలిగి, కాండం దృడంగా వుంది గాలికి, పంట బరువుకి పడిపోకుండా ఉన్నది, దుబ్బుకు 15 నుండి 16 పిలకలు కలిగి కంకికి 350 నుండి 375 గింజలు ఉండి అగ్గి తెగులు,దోమపోటు లేకుండా పంట ఆరోగ్యంగా ఉన్నట్లుగా గమనించారు. పంట 140 రోజులు కాల పరిమితి కలిగి స్థానిక వాతావరణం అనుకూలంగా ఉన్నట్లుగా గమనించినట్లు వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు అయ్యప్ప అభ్యుదయ రైతు తిప్పిరెడ్డి కిచ్చా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి నల్లాలకు ట్యాప్ ల ఏర్పాటు



**బెల్లంకొండ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన త్రాగునీటి నల్లాలకు ట్యాబ్ లను ఆ శాఖ సిబ్బందిచే మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు సయ్యద్ జానీ బుధవారం బిగించారు. నీటి కుళాయిలకు బిగించిన ట్యాబ్ లను పలువురు తీయడంతో నల్లా నుండి నీరు వృధాగా పోతుందన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని వారు సూచించారు. ఏ నల్లా వద్దనైన బిగించిన ట్యాబ్ లను తొలగిస్తే అ నల్లాల నుండి నీటిని తీసుకు వెళుతున్న సభ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



**కురుమల ఆరాధ్య దైవం బీరప్ప చరిత్ర ఇంగ్లీష్ బుక్ ను డీసీపీ రాచకొండ కసిరే మనోహర్ కురుమకు అందచేసిన ఇంగ్లీష్ అనువాదం తొలి ప్రతి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగె మల్లేష్ కురుమ, ఉప్పల్ వెలుగు గుట్ట మల్లన్న దేవాలయ చైర్మన్ జన్ని రఘు కురుమ, గొరిగే నాగమణి కురుమ తదితరులు ఉన్నారు.**

*–హైదరాబాద్, నవంబర్ 27 (నిఘా న్యూస్):*

## జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

### జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పూర్ణిమ దేవి




**చంద్రగిరి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల జూనియర్ బాలికల కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం పాకాల జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పూర్ణిమ దేవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాకాల జడ్పీటిసి నంగా పద్మజాబాబు రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన, మహిళల అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు గృహహింస చట్టం గురించి వివరించారు. గృహా హింస చేసినా ప్రోత్సహించిన వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పూర్మ దేవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా నేరమని, వారిపై కఠిన చర్యలు ఉన్నాయని వివరించారు. విద్యార్థి విద్యార్థులు చదువులపై శ్రద్ధ వహించాలని ఈవ్ టీజింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చిలకపాలెం కంపెనీ.. కాలుష్య నియంత్రణకు అదేశాలివ్వండి

- తప్పులను ఎత్తి చూపిస్తే అరెస్టులు చేస్తారా
- హామీలు అమలు చేసేంతవరకు పోరాడుతాం..?
- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మద్దూర్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఒక సీనియర్ మాజీ ఎమ్మెల్యేగా భాదిత విద్యార్థుల తల్లి,తండ్రులకు ధైర్యం చెప్పాలనుకోవడం తప్పా, ప్రభుత్వ పనులకు అడ్డు పడ్డామా, విద్యార్థుల జీవితాలను నిర్లక్ష్యం చేయ్యొద్దు అని తప్పులను ఎత్తి చూపిస్తే నన్ను అరెస్టు చేపిస్తారా అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. మాగనూరు మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ లో విద్యార్థులకు అస్వస్థత నేపథ్యంలో అక్కడికి వెళ్ళి భాదిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెపుదామని అనుకున్న ఆయనను బుధవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి మద్దూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలిసి అక్కడికి బీఆర్ఎస్ లీడర్స్ సలీం, కార్యకర్తలు చేరుకొని కాసేపు మట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఉదయం నాలుగు గంటలకు వచ్చి అరెస్టు చేసేంత తప్పు నేను ఏం చేశానని అన్నారు. ఈ ముందస్తు అంటే విద్యార్థుల పట్ల భోజన విషయంలో ఉంటే అంత మందికి అస్వస్థత జరిగేది కాదని అన్నారు. ఒక వారం లోపే రెండు సార్లు పిల్లలు అవస్థలు పడితే అక్కడి పరిపాలన ఎలా ఉందో తెలుస్తుందని తెలిపారు. కేసీఆర్ మానవత్వంతో పనిచెయ్యాలని సూచించాడని తప్పుడు పనులు చెయ్యడం మాకు చేతకాదని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తే చాలని తెలిపాడని, రాజకీయం చేయాలంటే ఎలక్షన్ ఇంకా నాలుగేండ్లు ఉందని అధికారంలో లేనంత మాత్రాన ప్రజల సమస్యలను అడగొద్దని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేంతవరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టామని, మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.

## చిలకపాలెం కంపెనీ.. కాలుష్య నియంత్రణకు అదేశాలివ్వండి

### కలెక్టరును కోరిన బిజెపి నాయకులు



**శ్రీకాకుళం, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద గల ఎన్.ఎ.సి.ఎల్.ఫ్యాక్టరీ సరైన కాలుష్య నియంత్రణ చేపట్టక పోవడం కారణంగా సమీప గ్రామాల ప్రజలు వివిధ వ్యాధుల బారిన పడుతున్నారని, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని గతంలో ఎన్ని సార్లు గ్రీవెన్స్ విభాగంలో ఫిర్యాదు చేసినా, ఫ్యాక్టరీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవడం లేదని, సమీప గ్రామం కేసవదాసుపురంకు చెందిన పొందూరు మండల బిజెపి ఉపాధ్యక్షుడు రాయి వెంకటరమణ, బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ విభాగం "వారధి" లో గత కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేశారు."వారధి" విభాగం వారు, ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర కాలుష్య నియంత్రణ శాఖ వారికి లేఖను పంపారు. బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు అధ్వర్యంలో బిజెపి నాయకులు శ్రీకాకుళం జిల్లా కలెక్టరును కలిసి, బిజెపి రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం" వారధి" వారిచ్చిన లేఖను అందజేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈయనతో పాటు పొందూరు మండలం బిజెపి ఉపాధ్యక్షుడు రాయి వెంకటరమణ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బైపల్లి రాజేశ్వరి, యువ మోర్చా నాయకుడు సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు



**నల్లకుంట, నవంబర్ 27 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. డివిజన్ లోని శారదా పాన్ లేన్, శంకర్ మఠం వద్ద రూ.7.25 లక్షల నిధులతో చేపట్టిన మంచినీటి పైప్ లైన్ పనులకు ఆయన కార్పొరేటర్ అమృతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామ నివాసి బైర్ మణికంఠ గౌడ్ (24) నవంబర్ సెంట్రల్ కౌన్సిలర్ ఎన్నికల్లో దక్షిణ భారతదేశం నుండి నిలిచి భారీ మెజార్టీతో గెలుపొందిన ఏకైక వ్యక్తి బైరు మణికంఠ. ఇతన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అభినందించారు. గోకారం గ్రామ ప్రజలు బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
–వలిగొండ, నవంబరు 27 (నిఘా న్యూస్)

# ప్రజలను పట్టించుకోని వైసీపీ

### ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోయింది



**తిరుపతి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ప్రజలను పట్టించుకోని వైసీపీ పార్టీ నేడు ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోయేలా ప్రజలు బుద్ధి చెప్పారని తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ మాజీ రైతు ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తిరుపతి టీడీపీ బీసీ నాయకులు జగన్నాథం మిత్రబృందంతో మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ కలిసి మాట్లాడుతూ గత అధికార వైయస్సార్ పార్టీకి 2024 ఎన్నికలలో ప్రజలు మంచి గుణపాఠం చెప్పారని ఇప్పటికీ మారని వైసీపీ నాయకులు ప్రజలదనంతో జీతాలు తీసుకుంటూ ఎమ్మెల్యే హెూదాలతో తమ సొంత కార్య కళాపాలకు అధికార దుర్వినియోగం చేస్తున్న వైసిపి నాయకులకు ప్రజల సమస్యలపై శాసనసభలో ప్రస్తావించాల్సినది పోయి సిగ్గు లేకుండా మాకు ప్రతిపక్ష హెూదా లేదని చెప్పుకుని ప్రజల డబ్బుతో జీతాలు తీసుకుంటూ ఉన్న 11 మంది వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కానసటం సోషల్యంగా ఉందని అలాగే వైసిపి ఎమ్మెల్యేలు జీతం తీసుకుంటూ సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ప్రజలను నేటికీ మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు జగన్నాథం మిత్రబృందం ఆముదాల తులసీదాసు, శాలివాహన నాయకులు అశోక్, రజక సంఘం నాయకులు విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## మాజ్దూర్ యూనియన్ లోకి కొనసాగుతున్న వలసలు



**వరంగల్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** రైల్వే కార్మికుల హక్కులకై ఎర్ర ఎండా నీడన కలిసికట్టుగా పోరాడుతామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కామ్రేడ్ శంకర్ రావు అన్నారు. బుధవారం కాజీపేటలో మజ్దూర్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ ఆధ్వర్యంలో జూరాల సెక్రటరీ శంకర్రావు సమక్షంలో పెద్ద సంఖ్యలో సంఘ ఇతర సంఘాల నాయకులు చేరారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రెటరీ పి.రవీందర్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను నెరవేర్చేవరకు పోరాటం ఆపేది లేదు సికిందరాబాద్ డివిజన్ సెక్రటరీ పీ.రవీందర్ మజ్దూర్ యూనియన్ లోకి కొనసాగుతున్న వలసలు. మూకుమ్మడిగా ఎలక్ట్రిక్ లోకో షెడ్ కాజిపేట బ్రాంచి ఉద్యోగ సంఘ్ నుండి మాజ్దూర్ యూనియన్ లో కామ్రేడ్ డాక్టర్ శంకర్ రావు సమక్షంలో చేరారు. అనంతరం రైల్వే కార్మికులు మాజీ ఆఫీసు బేరర్స్, సంఘ్ నుండి మాజ్దూర్ యూనియన్‌లోకి వచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి శంకర్ రావు, రవీందర్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనితో కాజీపేట పట్టణం అంతా ఎరుపెక్కి మాజ్దూర్ యూనియన్ జిందాబాద్ అనే నినాదాలతో దద్దరిల్లిపోయింది. ఈ కార్యక్రమాల్లో సికిందరాబాద్ డివిజన్ కి చెందిన పలు బ్రాంచీల నాయకులు. రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను నేపథ్యంలో కంట్రోల్ రూమ్

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** తుఫాన్ వలన వర్షాలు కురవనుండడంతో ప్రజలకు సహాయ చర్యలు అందించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూము నందు 24 గంటలు నగరపాలక సంస్థ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూము నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని అన్నారు. రెండు రోజుల పాటు వర్షాలు ఎక్కువగా కురవనున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి సహాయక చర్యలకైనా కంట్రోల్ రూము ను సంప్రదించాలని ప్రజలను కోరారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ పథకాలతో.. బ్రాహ్మణులు అభివృద్ధి సాధించాలి





**ప్రొద్దుటూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని బ్రాహ్మణులు అభివృద్ధి సాధించాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ వేణుగోపాలాచారి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కామనూరు లోని కుందూ నది వద్ద అఖిల భారత బ్రాహ్మణ ఉత్తర క్రియ పుణ్యధామం నిర్మిస్తున్న సందర్భంగా వన సమారాధన మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గర్వం, అహంకారం వలన బ్రాహ్మణులు ఇతర సామాజిక వర్గాలకు సమానంగా ఎదగలేక పోతున్నారని తెలిపారు. బ్రాహ్మణులు ఐకమత్యంగా వుండి జనజీవన స్రవంతిలో కలిసి పోవాలన్నారు. ఉత్తర క్రియ పుణ్యధామం నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని కోరారు. రాయలసీమలో ఎక్కడా పుణ్యధామం భవనం లేదని, ప్రొద్దుటూరులో మొదటి సారిగా భవనం నిర్మించడం హర్షణీయమన్నారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరతామన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని బ్రాహ్మణులు అభివృద్ధి సాధించాలన్నారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ పుణ్యధామం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని తెలిపారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని వివరించారు. భవన నిర్మాణానికి 5 లక్షల విరాళం అందిస్తున్నామని దండపాణి శ్రీనివాసకుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, శ్రీరామ కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ రామానంద సరస్వతి, మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, జగన్ మోహన్ రాజు, అఖిల భారత బ్రాహ్మణ ఉత్తర క్రియ పుణ్యధామం సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు వెల్లాల కోదండ రామ శాస్త్రి, కోశాధికారి వెల్లాల నరసింహ బాబ్జీ, అశ్వనీ కుమార్, కుమార స్వామి, సాయినాథ శర్మ, పుల్లయ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఐసిడిఎస్ ప్రాజెక్టు గోకవరం మండలంలో బుధవారం బాల్యవివాహ ముక్తాభారత్ అవగాహన సదస్సు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.ఇందిరా రాణి, చంద్రమ్మ రజిని, అంగన్వాడి వర్కర్స్ ఐకెపి వివో ప్రమీల ఐసిడిఎస్ సిబ్బంది డ్వాక్రా మహిళలు హాజరైనారు.

*-గోకవరం, నవంబర్ 27 (నిఘా న్యూస్):*

## ప్రొద్దుటూరులో బిజెపి సభ్యత్వం



**ప్రొద్దుటూరు, నవంబర్ 27 (నిఘాన్యూస్):** ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం పొందాలని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చలపతిరావు తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని స్థానిక శ్రీనివాస్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన సాగుతోందని వివరించారు. బిజెపి దశాబ్ద కాల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది ప్రపంచ దేశాలు సైతం కొనియాడుతున్నాయని తెలిపారు. అటువంటి పార్టీలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని బిజెపి కార్యకర్తలని గర్వపడాలని, ప్రతి ఒక్కరు నాయకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాగల రమణయ్య, చలపతిరావు, ఎస్సీ మోర్చా చిన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు మాస శివరాత్రి రుద్ర హెూమం

**ప్రొద్దుటూరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారము మాస శివరాత్రి సందర్భంగా రుద్రహెూమం, సాయంత్రం ఐదు గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించనున్నామని ఆలయ ఈ.ఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు ఈ హెూమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని సూచించారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**ఇల్లంతకుంట, నవంబర్ 27 (నిఘా న్యూస్):** బెజ్జంకి మండలంలో నుండి ఇల్లంతకుంట మండలంలోకి ఇసుకను తరాలిస్తున్నారని పక్కా సమాచారం మేరకు బుధవారం ఉదయం బెజ్జంకి మండలం లోని గాగిలాపూర్ గ్రామం శివారు లో గల వాగు నుండి ఇల్లంతకుంట మండలం లోని రేపాక గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగిందని ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. పట్టుబడిన నిందితుని వివరాలు కనగాండ్ల రంజిత్, తండ్రి కనుకయ్య వయస్సు, 26 ముత్తన్నపేట గ్రామం, బెజ్జంకి మండలం స్వాధీన పరుచుకున్న వాహనాల వివరాలు వెల్లడించారు ఇసుకతో కూడిన ట్రాక్టర్ అక్రమంగా ఇసుకను తరలించిన ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగిందని అక్రమంగా తరలించిన వ్యక్తిని రిమాండ్ చేయడమైనదని ఎవరైనా చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే కేసులు తప్పవన్నారు.

# త్వరలో స్థానికులకు శ్రీవారి దర్శనం

### ప్రతి నెల మొదటి మంగళవారం అమలు
### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** తిరుపతిలో స్థానికులకు నెలలో మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం పునరుద్ధరిస్తూ టిటిడి పాలకమండలి తీర్మానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల చిత్రపటాలకు ఎన్డీఏ కూటమి నేతలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేతృత్వంలో పాలభిషేకం నిర్వహించారు. బుధవారం టౌన్ క్లబ్ సర్కిల్ లో సిఎం, డిప్యూటీ సిఎం చిత్ర పటాలకు పాలభిషేకం జరిగింది. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరుపున పవన్ కళ్యాణ్ స్థానికులకు శ్రీవారి దర్శనం పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక స్థానికులకు దర్శనం కల్పిస్తూ టిటిడి పాలక మండలి తొలి సమావేశంలోనే నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. నెలలో మొదటి మంగళవారం స్థానికులకు దర్శనం త్వరలోనే అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో సొంతానికి నేతలు శ్రీవారి దర్శన టిక్కెట్స్ అమ్ముకుని స్థానికులకు మొండిచెయ్యి చూపారని ఆయన ఆరోపించారు. ప్రజలు అందుకే ఆ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలోకి విసిరేశారని ఆయన చెప్పారు. స్థానికులకు దర్శన భాగ్యం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, టిటిడి బోర్డ్ చైర్మన్ బిఆర్ నాయుడు, సభ్యులకు, టిటిడి అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, టిటిడి బోర్డ్ మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వూకా విజయ్ కుమార్, పులిగోరు మురళీ,శ్రీధర్ వర్మ,ఆర్సీ మునికృష్ణ, మహేష్ యాదవ్, బిజేపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డీ,వరప్రసాద్, కార్పోరేటర్లు సికే రేవతి, నరసింహాచ్చారి సుభాషిణి, జనసేన సీనియర్ నేతలు రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్,పగడాల మురళీ, హరిశంకర్, సుధాకర్,సుమన్ బాబు, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్యాలెస్ లో రామ్ గోపాల్ వర్మ

### తిరుమలలో నేటికీ వైసీపీ వారిదే తట్టల వ్యాపారం
### జనసేన నేత కిరణ్ రాయల్ అనుమానాలు

**తిరుపతి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** మఠాలపై చర్యలు తీసుకున్నందుకు టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన కిరణ్ రాయల్. కట్టలపై కూడా నిఘా పెట్టాలంటూ కోరారు,వైసిపి కార్యకర్త ఆర్జీవి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నివాసం డెన్ లో ఉన్నాడంటూ జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆరోపణలు చేశారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా ముందు జనసేన నాయకులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ మొదట టిటిడి కొత్త పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరుమలలో గత ఐదేళ్లుగా తట్టల వ్యాపారం చేస్తున్న వైసిపి వారే నేటికీ కొనసాగుతున్నారంటు స్పష్టం చేశారు. న్యాయ పరంగా వీరిపై చర్యలు తీసుకోవాలని అలాగే కొండపై పెళ్లిళ్ల పేరుతో మఠాలలో జరుగుతున్న దోపిడీని, భక్తులను దోచుకుంటున్న వైనంపై టీటీడీ కొత్త పాలకమండలి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం జనసేనపార్టీ పై గతంలో లేని పోనీ ఆరోపణలు చేసిన ఆర్జీవి పై విరుచుకుపడ్డారు. ఒంగోలు పోలీసులు వర్మ కోసం వెతుకుతున్నారన్నారు. వర్మ సినిమా షూటింగ్లో బిజీగా ఉన్నానని తప్పించుకుని దొంగ లాగా తిరుగుతున్నాడన్నారు. బహుశా చీకటి చిత్రాలు తీస్తున్నాడేమో అంటూ హాస్య భరితమైన చురకలు విసిరారు. జగన్ ప్యాలెస్ లో ఉన్నాడని తాము చెప్పడాన్ని తెలుసుకొని బెంగుళూరు ప్యాలెస్ కి కూడా పారిపోవడానికి వర్మ ప్లాన్ చేస్తాడన్నారు. గతంలో వైసిపి వారే నిర్మాతలుగా లక్ష్మీ ఎన్టీఆర్ తదితర కూటమినేతల చిత్రాలను తీసి ఆర్జీవి ఫేమస్ అవ్వాలనుకున్నాడు. గాని నేడు కటకటాల పాలవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవ్వరికీ భయపడనన్న ఆర్జీవి నేడు అరెస్టు పర్వంలో టన్నులు కొద్ది భయపడుతున్నాడన్నారు. మీడియా సమావేశంలో ఆకేపాటి సుభాషిణి,హరి, రాజేంద్ర, సిద్దు, భాను, లోకేష్, పార్థు తదితరులు పాల్గొన్నారు.



# పలమనేరులో నకిలీ బంగారం విక్రయాలు

- కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ ల నుంచి నకి లీ బంగారం దిగుమతి
- అధికారులకు నెలసరి మామూ ళ్ళు.. పట్టించుకోని అధికారులు




**పలమనేరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** నాణ్యతలేని బంగారు విక్రయి స్తుండడంతో వినియోగదారులు నిలువునా మోసపోతున్నా రు.దీనికి సంబందించిన అధికారులు నెలసరి మామూళ్ళకు ఆశపడి పట్టించుకోలేదు. ఫలి తంగా వినియోగదారులు దోపి డీకి గురవుతున్నారు.బంగారు వ్యాపారులు సిండికేట్ గా ఏర్ప డి దోపిడి చేస్తున్నారని మోస పోయిన పలువురు విమర్శిస్తు న్నారు.వీరికి పలుకుబడి కల్గిన వారితో సంబందాలు ఉండడంతో బంగారువ్యాపారంలో ఆదా యం మూడు పూలు, ఆరు కాయలుగా దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.దుకా ణాలకు వచ్చే వినియోగదారు లను సులభంగా మోసం చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.ఈ వ్యాపారంలో తరు గు,కూలీ వసూళ్లు చేయరాదని ప్రభుత్వ నిబంధనలు ఉ న్నాయి. అయినప్పటికీ నిబం ధనలు ఉల్లంగించి ఇష్టారాజ్యం గా వసూళ్ళు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ బం గారాన్ని తమిళ నాడులోని గు డియాతం, సేలం, ఏపిలోనిఅనం తపురం, తెలంగాణలోని మచి లీపట్నం నుండి అనధికారికం గా బంగారు, వెండి నగలు కిలో ల లెక్కన బ్యాగులలో తీసుకు వచ్చి దుకాణాలకు రహస్యంగా విక్రయించి సొమ్ముచేసుకుంటు న్నారని సమాచారం. పత్రికల లో వార్తలు ప్రసురిస్తే కేసులు వేస్తామని బెదిరించడం, బయ పెట్టడం, అవసరమైన దాడులు చేయడానికి కూడా వెనుకాడ రని విమర్శలు వస్తున్నాయి. వీరికి రెవెన్యూ,పోలీస్ అధికా రుల అండదండలు మెండుగా ఉన్నాయి. రాజకీయంగా ఏ పా ర్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ జెండా మోయడం వీరికి అల వాటుగా ఉంది. ఎటువంటి బి ల్లులు లేకుండా తెల్ల కాగితాల లో లెక్కలు వేసుకుని నగలను దుకాణదారులకు తక్కువ ధర లకు కొనుగోలుచేసి అధిక ధర లకు విక్రయించి వినియోగదా రులకు కుచ్చుటోపీ పెడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ బంగారాన్ని అధిక ధరలకు విక్రయించి బంగారు వ్యాపారులు కుభేరులవుతు న్నారు. అనధికారికంగా, ఎలాం టి పర్మిషన్ లేకుండా చీటీలు వేస్తూ కోట్లకు పడగలెత్తు తు న్నారనే విమర్శలు వస్తున్నా యి.దీనివలన బంగారు వ్యా పారులు దినదినాభివృద్ధి చెం దుతున్నారనడంలో సందేహం లేదు. వినియోగదారులకు18 క్యారెట్ల బంగారాన్ని ఇచ్చి 22 క్యారెట్లకు బిల్లు వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పలమ నేరుకు బెంగళూరుకు 120కిలో మీటర్ల దూరంలో ఉంది. తరచూ వివిధ రకాల వ్యాపారాలు జరు పుతుంటారు. వారానికి రెండు, మూడ రోజులు బంగారు దుకా ణదారులు కోట్ల రూపాయల బంగారు కొనుగోలు చేసి కర్నా టక,ఆంధ్ర ప్రభుత్వాలకు పన్నులు ఎగ్గొట్టి సొమ్ము చేసుకుంటు న్నరనే విమర్శలు వస్తున్నాయి. ఇటు ప్రభుత్వాలను, అటు విని యోగదారులను మోసం చేసి దోసుకుంటున్నారని పలమనే రులో భహిరంగ విమర్శలు ఉ న్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు కట్టాల్సిన పన్నులను ఎగొట్ట డం, వినియోగదారులను దోసుకుంటూ కుభేరులవుతున్నా రు.ఇంత జరుగుతున్నా ఆదా యపు పన్ను, వాణిజ్య పన్నుల శాఖాధికారులు పట్టించుకోకపో వడం శోచనీయం.వీరు కూడా నెలసరి మామూళ్ళకు పాల్పడు తున్నారని విమర్శిస్తున్నారు. వీరి ఆగడాలు రోజు రోజుకు మితి మీరిపోతున్నాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రంగశాయిపేట సిపిఎం నూతన కార్యవర్గం ఎన్నిక



**వరంగల్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ రంగశాయి పేట ఏరియా కమిటీ పరిధిలోని శాఖ కార్యదర్శుల మహాసభలు 42 వ డివిజన్ లో బుధవారం ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ లోని లెనిన్ నగర్ లో జరిగిన ఈ సమావేశంలో 41, 42, 43,44 వ డివిజన్లకు సంబంధించిన పార్టీ శాఖల మహాసభలు నిర్వహించారు. ఇందులో 13 శాఖల నూతన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నర్సంపేటలో జరిగే జిల్లా మహాసభలకు రంగశాయిపేట ఏరియా కమిటీ పరిధి నుండి 15 మందిని డెలిగేట్స్ గా ఎంపిక చేసుకోవడం జరిగింది. మన్నూరు జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాటికాయల రత్నం ఎం.ప్రత్యుష మాట్లాడుతూ రంగశాయిపేట ఏరియా పరిధిలో దాదాపు 20 సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తూ బూర్జువా పార్టీ నాయకులు ఎన్ని అలజడులు సృష్టించిన ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన పార్టీ ఎజెండాగా మలుచుకొని జక్కలొద్దీ బెస్తన్ చెరువు భూ పోరాటంలో క్రియ శీలక పాత్ర పోషించి నిత్యం ప్రజలతో సంబంధాలు పెట్టుకుని ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తాను అన్నారు. నూతన కార్యదర్శులుగా ఎంపికైన మన్నూరు జ్యోతి తాటికాయల రత్నం ఏం. ప్రత్యూష జి ఓ దేలు సింగారపు దాసు లావణ్య మైరున్నిసా ముంతాజ్ ఉసిల శ్రీనివాస్ ఉసిల్ల దీప మాధవి రమేష్ శాఖ కార్యదర్శిలు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అక్రమ నల్లాలు ఉంటే క్రిమినల్ కేసులు



**హైదరాబాద్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** హైదరాబాద్లో ఎలాంటి పర్మిషన్లు లేకుండా నల్లా కనెక్షన్లు తీసుకునే వారి సంఖ్య పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో జలమండలి దీనిపై దృష్టి సారించింది. జలమండలి అధికారుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండానే ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా, సీవరేజ్ పైపైన్ కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అలా చేస్తే 99899-98100, 99899-87135 కి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## వేములవాడలో రోడ్ల విస్తరణకు రంగం సిద్ధం



**వేములవాడ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** తెలంగాణలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడలో ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా రోడ్ల విస్తరణ పనులకు సర్వే మొదలైంది వేములవాడ పట్టణంలోని మూల వాగు బ్రిడ్జి నుండి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అధికారులు సర్వే నిర్వహిచారు. రోడ్ల విస్తరణ పనులకు రంగం సిద్ధమైనందుకు వేములవాడ ప్రజలకు ట్రాఫిక్ సమస్య తీరి రాజన్న ఆలయం పరిసరాలు విశాలమవడంతో పాటు అభివృద్ధి జరుగుతుందని పలువురు అనుకుంటున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి

### ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ

**తిరుపతి, నవంబరు 27 (నిఘా న్యూస్):** బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా పని చేద్దామని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'బాల వివాహ్ ముక్త్ భారత్'కు మద్దతుగా తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ మాట్లాడుతూ దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న బాల్య వివాహ రహిత భారతదేశం కార్యక్రమానికి మద్దతుగా తిరుపతిలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. బాల్య వివాహ రహిత భారతదేశం, కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా తిరుపతి జిల్లాలో ప్రగతి సంస్థ ప్రదర్శనలు, ప్రతిజ్ఞ చేపడుతోందన్నారు. ఇందుకు అధికారులు సహకరించాలని కేవీ రమణ విజ్ఞప్తి చేశారు. బాలల హక్కుల రక్షణ కోసం దేశ వ్యాప్తంగా 400కి పైగా జిల్లాల్లో 250కి పైగా స్వచ్ఛంధ సంస్థలు పని చేస్తున్నాయని, ఇందులో ప్రగతి సంస్థ ఒక్కటని కేవీ రమణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు తాము చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు,ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరుకున్నారు. ముఖ్యంగా ఇందుకు ప్రభుత్వం,ప్రజా ప్రతినిధుల సహకారం చాలా అవసరమని కేవీ రమణ అభిప్రాయపడ్డారుబాల్ వివాహ్ ముక్త్ భారత్' కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అన్ని గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేయాలన్నారు. బాల్య వివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ప్రభుత్వం ఆవిష్కరించిందని ఈ సందర్భంగా కేవీ రమణ గుర్తు చేశారు. ఇక బాల్య వివాహాలకు పేదరికం ప్రధాన కారణమన్నారు. బాల్య వివాహాల సూచిలో దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో 23.3శాతం బాల్య విహహాలు జరుగుతున్నాయని కేవీ రమణ గుర్తు చేశారు. తిరుపతి జల్లాలో బాల్య వివాహాల శాతం 29గా ఉందన్నారు. 2030నాటికి బాల్య వివాహాల రహిత భారత్ ను చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇది చాలా హర్షించదగ్గ విషయమన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో కొన్ని కులాలకు సంబంధించిన వారు బాల్య వివాహాలు చేయడం ఆచారంగా వస్తోందని కేవీ రమణ చెప్పారు. బాల్య వివాహాల సంఖ్య తగ్గిస్తున్నామే కానీ పూర్తిగా నిర్మూలించ లేక పోతున్నామన్నారు. స్వచ్చంథ సంస్థలు,అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు, అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలక్య వివాహాల నిర్మూలన అనేది ఒక మహత్తర కార్యం అన్నారు. చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమన్నారు. బాలికలకు వివాహ వయస్సు 21 పెంచాలని ఆయన అభిప్రాయపడ్డారు, బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఇక అడిషనల్ డీఎం అండ్ హెచ్ వో శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన బాలింతలు,శిశు మరణాలు పెరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు తిరుపతి జిల్లాలో తడ, నాయుడుపేట, గూడూరు, యర్రావారిపాళెం మండలాల్లో బాల్య వివాహాల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఇక నోడల్ ఆఫీసరు వాసంతి మాట్లాడుతూ బాల్య వివాహం సాంఘిక దురాచారమని ఈ దురాచారం రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ వివాహాలు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ కులాల్లో జరుగుతున్నాయని వీటి వలన జరిగే అనర్థాలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో 23శాతం పైగా బాల్య వివాహాలు ఇంకా జరుగుతుండటం బాధాకరమన్నారు. పేదరికం,ఆర్థిక స్థితి,అవిద్య కారణంగా ఈ దురాచారం ఇంకా కొనసాగుతోందని రవీంద్ర అభిప్రాయ పడ్డారు, ఇక డీఆర్ డీఏ ప్రాజెక్టు డైరెక్టరు శోభన్ బాబు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఇప్పటికీ 29 శాతం బాల్య వివాహాలు జరుగుతుండటం బాధాకరమన్నారు. 1920లోనే బ్రిటీషు ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలన చట్టం అమల్లోకి తెచ్చిందన్నారు. 2003 నుంచి రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టం పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు, బాల్యవివాహాల నిర్మూలనకు డీఆర్ డీఏ తనవంతు సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టరు జయలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టరు చెన్నయ్య,విన్స్ సంస్థ డైరెక్టరు మీరా,ఎస్ఎస్ఏ అధికారి శ్రీధర్, న్యాయవాది సుబ్రహ్మణ్యం, మహిళా పోలీసు స్టేషన్ కానిస్టుల్ మునిరాజా, ఐసీడీఎస్ అధికారులు, అంగన్ వాడీ కార్యకర్తలు, ప్రగతి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





తన పుట్టిన రోజు సందర్భంగా సంద ర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవెల్లి లోని తన వ్యవసాయ క్షేత్రం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

– ఉప్పల్, నవంబర్ 27 (నిఘా న్యూస్):

## బ్యాటరీ బైక్ పేలి భారీగా మంటలు

### పార్కింగ్‌లో ఉన్న తొమ్మిది బైక్ లు పూర్తిగా దగ్ధం



**ఉప్పల్, నవంబర్ 27( నిఘా న్యూస్):** రామంతపూర్ వివేక్ నగర్ లోని ఓ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం బుధవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల పోలీసుల కథనం ప్రకారం రామంతపూర్ వివేక్ నగర్ లోని ఓ ఇంట్లో బ్యాటరీ బైక్ పేలి భారీగా మంటలు వ్యాపించినట్లు తెలిపారు.మంటల తాకిడికి పార్కింగ్ లో ఉన్న మరో ఎనిమిది బైకులు దగ్ధమయ్యాయి. పార్కింగ్ లో రెండు బ్యాటరీ బైక్ లు, ఏడు ఇతర బైకులు ఉన్నాయి. మొత్తం బైకులు పూర్తిగా దగ్ధమయ్యాయి.తెల్లవారు జామున 3.30సమయంలో జరిగిన సంఘటన వల్ల ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు. ఈ ఘటనపై స్థానికులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. స్థానికులు మంటలను అదుపుచేసిన, పూర్తిగా బైకులు దగ్ధమయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్టేషన్ ఎదుట మహిళ ఆత్మహత్యా యత్నం



**దమ్మపేట, నవంబర్ 27 (నిఘా న్యూస్):** దమ్మపేట పోలీస్ స్టేషన్ ఎదుట ముస్లిం మహిళల ధర్నాకు దిగిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.ధర్నా కారణంగా దాదాపు అరగంట సేపు పాటు హై టెన్షన్ వాతావరణం నెలకొన్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ఫాతిమా అనే మహిళకు కొత్తగూడెంకు చెందిన అజ్మత్ తో పదేళ్ల క్రిందట వివాహం జరిగింది. నెల రోజుల క్రిందట కుటుంబ మనస్పర్థల కారణంగా దమ్మపేటలోని పుట్టింటికి ఫాతిమా చేరింది. గత నెలరోజులుగా మహిళ ఫాతిమా తనకు న్యాయం చేయాలని కోరుతూ దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో అత్తింటివారిపై ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ దమ్మపేట పోలీసులు పట్టించు కోవటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట దమ్మపేట - పాల్వంచ ప్రధాన రహదారిపై బైఠాయించి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించింది. ఈ క్రమంలో మహిళ తల్లి మైబు తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. దీంతో అక్కడే ఉన్న మహిళ పోలీసులు వెంటనే గమనించి బాధిత మహిళ తల్లిని సముదాయించే ప్రయత్నం చేశారు. పోలీసులు బాధిత కుటుంబాన్ని సముదాయించే ప్రయత్నం చేసిన చాలా సేపటి వరకు బాధిత కుటుంబ సభ్యులు రోడ్డుపై కూర్చొని రోదిస్తూ ధర్నా చేస్తూనే ఉన్నారు. ఈ వివాదంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒత్తిడి కారణంగానే పోలీసులు తమ ఫిర్యాదులను పట్టించుకోవటం లేదని, పోలీసులు రౌడీ షీటర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని, తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటారని బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పాట్ కు చేరుకున్న దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి రాస్తారోకో విరమించాలని, వెంటనే అత్తింటి వారి పై కేసు నమోదు చేస్తానని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు రాస్తారోకోను విరమించారు.

## వృద్ధ దంపతుల దారుణ హత్య



**ఖమ్మం, నవంబర్ 27 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రంలో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు.నిద్రిస్తున్న ఇద్దరినీ దిండుతో మోది హత్య చేసినట్లు భావిస్తున్నారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఎర్ర వెంకటరమణ (68), కృష్ణకుమారి (62) అనే దంపతులు నివాసం ఉంటున్నారు.ఈ దంపతులిద్దరినీ మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారు. బుధవారం మధ్యాహ్నం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి తెలిసింది.ఇంట్లో దంపతులు ఇద్దరే ఉండటాన్ని అదునుగా భావించిన దుండగులు బంగారు నగలు,నగదు కోసమే హత్య చేసి ఉంటారని తొలుత భావించారు.కాగా హత్య అనంతరం ఇంట్లో బంగారం, నగదు ఎక్కడివి అక్కడే ఉండటంతో ఇవి పక్కా ప్రణాళికతో జరిగిన హత్యలుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. వెంకట రమణకు పెరాలసిస్ ఉండటంతో కాస్త ఆదరవు కోసం ఇంట్లోని ఒక గదిని గుర్తు తెలియని వ్యక్తులకు కిరాయికి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా దంపతుల హత్య అనంతరం వారు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.ఇటు క్లూస్ టీం బృందం పరిశీలన జరుపుతోంది. కాగా ఇంటి సమీప ప్రాంతంలోనే కారం పొడి డబ్బాతో పాటు శీతల పానీయాల బాటిల్స్ లభించడంతో అనుమానంతో వాటిని సేకరించారు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ఇంటి చుట్టూ కారం పొడి చల్లినట్లు ఆనవాళ్లు కనిపించాయి. అయితే వృద్ధులైన ఆ ఇద్దరిని హతమార్చాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇంట్లో విలువైన వస్తువులు తస్కరణకు గురి కాకపోవడంతో దీని వెనుక ఆ దంపతుల బంధువుల హస్తం ఏమైనా ఉంటుందేమో అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు.

# గురుకుల విద్యార్థి ఆత్మహత్య



- విద్యార్థి సంఘాలు మృతి బంధువుల రాస్తారోకో
- శవ పరీక్ష నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**పెబ్బేరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా మదనాపురం రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర గురుకులం)లో 7వ తరగతి చదువుతున్న ప్రవీణ్ (14)అనే విద్యార్థి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలలోకి వెళితే మండల పరిధిలో కొన్నూర్ చెందిన తప్పెడ శ్రీనివాసులు, సత్యమ్మ దంపతులు తమ పిల్లలతో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు. వారి చిన్నకుమారుడు ప్రవీణ్ కు హైదరాబాద్ లోనే గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. అక్కడే చదువుతుండగా తల్లిదండ్రులు తిరిగి తమ సొంత ఊరుకు రావాలని ఉద్దేశంతో.. తమ కుమారుడిని మదనాపూర్ గురుకుల పాఠశాలలో వారం రోజుల క్రితం చేర్పించారు. మంగళవారం రోజు కబడ్డీ ఆడుతుండగా చిన్నపాటి గాయం తగిలింది. ఈ విషయాన్ని తండ్రికి ఫోన్ చేసి తెలియజేసి, తనను ఇంటికి తీసుకెళ్లాలని కోరినట్లు తెలిసింది. దీంతో తండ్రి తన కుమారుడికి సర్ది చెప్పి బుధవారం ఉదయం మీ బాబాయిని పంపిస్తానని చెప్పి బుజ్జగించినట్లు సమాచారం. ఈరోజు ఉదయం విద్యార్థులు అల్పాహారం తీసుకున్న తర్వాత అందరూ విద్యార్థులు తరగతి గదులకు వెళ్లగా ప్రవీణ్ తాను ఉంటున్న గదిలోకి వెళ్లి.. ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనను గుర్తించిన ఇతర విద్యార్థులు వెంటనే ప్రిన్సిపల్ ఉపాధ్యాయులకు తెలియజేశారు. వారు హుటాహుటిన వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తేల్చారు. సంఘటన ఉదయం జరిగినప్పటికి మధ్యాహ్నం వరకు విషయం వెలుగులోకి రాకుండా జాగ్రత్త పడ్డారు. కానీ విషయం క్షణాలలో బయట తెలిసిపోవడంతో.. కొంతమంది ఆందోళనకు దిగారు. గురుకుల పాఠశాల గేట్లను తెరుచుకొని వెళ్లి చూడ డంతో విద్యార్థి మృతి చెందిన సంఘటన బహిర్గతం అయ్యింది. కాగా విద్యార్థి మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించారు.



తాహసిల్దార్ అబ్రహం లింకన్,డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐశివ కుమార్ ఎస్ఐలు శేఖర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, సంఘటన చేరుకొని దర్యాప్తు చేపట్టారు.


**గురుకుల విద్యార్థి ఆత్మహత్య...**

**విద్యార్థుల రాస్తారోకో...**

వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి ప్రవీణ్ ఆత్మహత్యకు నిరసనగా బుదవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కొత్తకోట -ఆత్మకూరు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి రూ.20లక్షలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు రాస్తారోకోకు మద్దతు తెలిపారు.

# కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన తెలంగాణ ఎంపీలు

- రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని వినతి
- ఖమ్మం జిల్లా హైవేల గురించి ప్రస్తావించిన లోక్ సభ సభ్యులు రామ సహాయం



**ఖమ్మం, నవంబర్ 27(నిఘా న్యూస్):** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం కలిశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ రఘురాం రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ మిగతా ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ శెట్కర్ గడ్డం వంశీకృష్ణ తదితరులతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న నేషనల్ హైవేల పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీలు కోరారు. జాప్యం లేకుండా వేగవంతం చేయాలని విన్నవించారు. రాష్ట్ర పర్యటనకు రావాలని ఇక్కడి హైవేల నిర్మాణ పురోగతిపై సమీక్షించాలని కోరారు.ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రాజెక్టులపై ప్రస్తావించిన ఎంపీ రఘురాంరెడ్డి ఉభయ ఖమ్మం జిల్లాలకు సంబంధించిన పలు హైవేల అంశాలను కేంద్ర మంత్రి గడ్కరీ కి ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి వివరించారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో తల్లంపాడు, సోమవరం, చిట్ట గూడెం, రేచర్ల అలైన్మెంట్ గురించి, కోదాడ-ఖమ్మం హైవే పనులపై మాట్లాడారు. ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారికి సంబంధించి వీ.వెంకటాయపాలెం గ్రామం నుంచి బ్రాహ్మణపల్లి వరకు ప్యాకేజీ -1 పై చర్చించారు. కొత్తగూడెంలో నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, పట్టిపినపాక వద్ద కిన్నెరసానిపై రెండవ వంతెన నిర్మాణ అవసరం, కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ వరకు, భద్రాచలం పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కావాలని కోరారు. ఎన్ హెచ్ 65 జగ్గయ్యపేట వయా వైరా నుంచి కొత్తగూడెం వరకు జాతీయ రహదారిగా ప్రకటన, అప్‌గ్రేడేషన్ ప్రతిపాదనలపై ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడారు. అనంతరం ఎంపీలు కేంద్ర మంత్రి గడ్కరీని శాలువాతో సత్కరించి రాష్ట్ర పర్యటనకు రావాల్సిందిగా కోరారు.

# రాజన్న ఆలయ 32రోజుల హుండీ లెక్కింపు



**వేములవాడ, నవంబర్ 27 (నిఘా న్యూస్):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న ఆదాయం బుధవారం లెక్కించగా రూ.కోటి, 50లక్షల, 24 వేల, 507 రూపాయలురాగ బంగారం 170 గ్రాముల 000 మిల్లి గ్రాములు వెండి 009కిలోల 800గ్రాములు హుండీ లెక్కింపు నందు రాగ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు. హుండీ కౌంటింగ్ నందు శ్రీరాజరాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.

# భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష

### ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు




**కరీంనగర్, నవంబర్ 27 (నిఘా న్యూస్):** భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం కరీంనగర్ లోని మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ, మహాభారత, పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు. విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక గ్రంథాల అధ్యయనము పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం కాకుండా వైజ్ఞానిక గ్రంథాలని అధ్యయనం చేయడానికి నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు కళాశాలలోని సంస్కృత అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు డాక్టర్ ఎం లక్ష్మణరావు,కేంద్ర శిక్షిక లెక్కల రమ,తెలుగు ఉపన్యాసకులు తిరుపతి, పరిమళ, శ్రీలత, స్వరాజ్యంలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటు సబ్సిడీలపై అవగాహన

### పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్ నాథ్ రెడ్డి



**పలమనేరు, నవంబర్ 27 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం మండలంలో గల మదర్ థెరిస్సా విద్యా సంస్థలలో విద్యార్థినీ విద్యార్థులకు జరిగిన ప్లేస్ మెంట్. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సింగిల్ విండో విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, విధానాలపై ఆయన క్షుణ్ణంగా తెలియజేసారు. భవిష్యత్‌లో పలమనేరు ప్రాంతంలో విరివిగా పరిశ్రమలు వచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, కళాశాల చైర్మన్ సునీల్ కుమార్, అకడమిక్ అడ్వైజర్ రాజేంద్ర రెడ్డిలతోపాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది టీడీపీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, గిరిధర్ గోపాల్, రాము, రవి, జయసింహా తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరుపెట్టిన కూనంనేని



- పోటు ప్రసాద్'కు సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి నివాళి
- శోకసంద్రంలో సిపిఐ శ్రేణులు
- 29 న ఖమ్మంలో ప్రసాద్ అంత్యక్రియలు

**ఖమ్మం, నవంబర్ 27(నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటుతో బుధవారం ఉదయం మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్ భవన్'లో ఉంచారు.మృతదేహాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులర్పించారు, ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, ఎస్ డి సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మంలో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలి రావాలని కోరారు.

## టైంకు రాడు, ఫోన్ చేసినా లేపడు

### కంగ్టి మండలం కుమ్మరి గల్లీలో తాగునీటి గోస

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



**కంగ్టి, నవంబర్ 27 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని దామర్ గిద్ద గ్రామంలోని కుమ్మరి గల్లీలో తాగునీరు లేక జనం ఇక్కట్లు పడుతున్నారు. స్థానిక గ్రామ సెక్రటరీ నిర్లక్ష్యంతో గత రెండు నెలలుగా సింగిల్ ఫేజ్ మోటార్ రిపేర్ వచ్చిన సెక్రటరీ శ్రీనివాస్ పట్టించుకోకుండా, నేనే రాజు నేనే మంత్రి అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. కుమ్మరి గల్లీపై చిన్నచూపు చూస్తున్నాడని గ్రామస్తులు పేర్కొన్నారు.నిరూపయోగంగా ఉన్న బోరును బాగు చేయిస్తే తాగునీటి తిప్పలు తప్పుతాయని గల్లీ వాసులు వేడుకున్న ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్యూటీలో కూడా టైంకు రాడని ఫోన్ చేసిన స్పందించడన్నారు. వెంటనే పై అధికారులు స్పందించి తాగునీటి తిప్పలు తప్పేటట్లు చూడాలని, సెక్రటరీ నిర్లక్ష్యంపై విచారణ చేయాలనీ,అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com